ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

ఆదివారం 07, జనవరి 2024 16 పేజీలు

## మణుగూరులో 19,337 దరఖాస్తులు



8లో..

# పట్టణం పాడవుతున్నది



2 లో..

- అశ్వారావుపేట విస్తరణ పూర్తయ్యేదెప్పుడు
- డివైడర్ నాణ్యత వీధిన పడింది
- ప్రధాన వీధుల్ని తవ్వి వదిలేశారు
- సెప్టిక్ ట్యాంకుల వినియోగాన్ని నియంత్రించగలమా
- కొత్త సర్కార్ వల్లకూడా కావట్లేదా

అశ్వారావుపేట-ప్రభాతవార్త : కాంగ్రెస్ సర్కార్ పీఠమెక్కి ఎల్లుండికి నెల రోజులు. నియోజకవర్గ ప్రధాన స్థానమైన అశ్వారావుపేట పట్టణ ఆధునీకరణలో మాత్రం అంగుళం ప్రగతి లేదు. గత బిఆర్ఎస్ సర్కార్ హయాంలో నాటి ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు కృషితో, ఈ సుందరీకరణ కోసం గరిష్ఠంగా రూ.20కోట్ల నిధుల్ని కాగితాల్లో తెచ్చారు. పోలీస్ స్టేషన్ నుంచి భద్రాచలం రోడ్, ఖమ్మం-రాజమండ్రి జాతీయ రహదారి వైపు విస్తరణ.,డివైడర్.,సెంట్రల్ లైటింగ్.,పక్కా డ్రైనేజ్.,అబ్బో ఇలాంటి ఆశలెన్నో పెట్టారు. ఇంకేముంది నిత్యం రద్దీతో అవస్థలు పడే అశ్వారావుపేటకు

## భద్రాద్రి రామయ్యకు రాజఖడ్గం, డాలు బహూకరణ

- బహూకరించిన ఉత్తరాధి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మధ్వాచార్య మూల మహాసంస్థానం
- ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకస్వాములు
- ఉత్తరాధి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మధ్వాచార్య మూల మహా సంస్థానం ఘనస్వాగతం పలికిన ఈవో రమాదేవి
- వీక్షించేందుకు అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తజనం



2లో..

భద్రాచలం, ప్రభాతవార్త : దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి శనివారం జగద్గుర శ్రీశ్రీశ్రీ మధ్వాచార్య మూల మహా సంస్థానం శ్రీమద్ ఉత్తరాధి మఠాధీశులైన శ్రీ1008 శ్రీశ్రీ సత్యాత్మతీర్థ శ్రీపాదుల వారు మహారాజఖడ్గాన్ని సమర్పించారు. సిల్వర్ మీద గోల్డ్ కోటింగ్‌తో కూడిన ఖడ్గం , రాగి మీద గోల్డ్ కోటింగ్ కలిగిన డాలులను బహూకరించారు. వీటి విలువ రూ.3,10,000లుగా దేవస్థాన అధికారులు వెల్లడించారు.

# దళారుల దగా..!



- లైసెన్స్ లేకుండా వ్యాపారం
- కాటాల్లో మోసం
- తరుగు ధర పేరుతో దోపిడి
- ధాన్యం, పత్తి, మిర్చి రైతుల పాలిటశాపం
- చోద్యం చూస్తున్న వ్యవసాయ శాఖ
- పట్టించుకోని మార్కెట్ కమిటి
- పైసలిస్తే పంపించేస్తారు ..

చర్ల, ప్రభాతవార్త : ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు తెగుళ్ల వాతావరణ మార్పుల కారణంగా పండించిన పంట కొద్దోగొప్పో చేతి కందితే అట్టి పంటను అమ్ముకుని సొమ్ము చేసుకుందామన్న రైతులకు దళారీ వ్యాపారులు రంగ ప్రవేశం చేసి అందిన కాడికి దండుకుంటున్నారు. తూకాల్లో మోసం చేస్తూ రైతులకు కుచ్చుటోపి పెడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో జరుగుతున్న దళారుల దగాపై వార్త పత్రిక అందిస్తున్న ప్రత్యేక కథనం ...



2 లో..

## 'సార్' రథాన్ని లాగి వీడ్కోలు పలికిన పోలీసు అధికారులు



16లో..

కొత్తగూడెం క్రైం, జనవరి 6 – ప్రభాతవార్త: జిల్లా ఎస్పీగా బాధ్యతలు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఎస్పీ డాక్టర్ వినీత్‌కు జిల్లా పోలీస్ అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. వినూత్న రీతిలో ఎస్పీ వాహనానికి తాడు కట్టి రథాన్ని లాగినట్లు ఎస్పీ కార్యాలయం నుంచి సర్కిల్ వరకు లాక్కుంటూ తమ అభిమానాన్ని చాటారు.



9లో..

## ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించిన డిపిఓ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త: ప్రజాపాలన ఆన్లైన్ దరఖాస్తుల ప్రక్రియ శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం నందు ప్రారంభించారు. ఈ ఆన్లైన్ ప్రక్రియను జిల్లా పంచాయతీ అధికారి లక్కినేని లక్ష్మీ రమాకాంత్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ



16లో..

కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన ఎస్పీగా బిరుదురాజు రోహిత్‌రాజు బాద్యతలు స్వీకరించారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న ఆయన బదిలీపై వెళ్తున్న ఎస్పీ వినీత్ నుంచి బాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు పోలీస్ అధికారులు నూతన ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. 2018 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి రోహిత్‌రాజు ప్రస్తుతం హైదరాబాద్‌సిటీ సౌత్ ఈస్ట్ జోన్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ)గా..

# దళారుల దగా ...!

(మొదటి పేజీ తరువాయి..)

ఏజెన్సీ ప్రాంత రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకున్న ధాన్యం, పత్తి, మిర్చి, వ్యాపారులు దగాకు పాల్పడుతున్నారు. కాటాల్లో తరుగు పేరుతో గిట్టుబాటు ధర పేరుతో నిత్యం ప్రజలను మోసం చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఇదేంటని అడిగిన రైతులను మీ ఇష్టం ఉంటే అమ్మండి లేదంటే వద్దు అని బెదిరింపులకు పాల్పడుతున్నారు. చేసేది ఏమీ లేక సరైన మార్కెటింగ్ సౌకర్యం లేక మోసపోతున్నామని తెలిసినా అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొంది.

పట్టికట్టు పేరుతో ధాన్యం వాపారుల మోసం

ధాన్యం సీజన్ వచ్చిందంటే అంటే చాలు దళారు వ్యాపారుల రంగ ప్రవేశం చేసి అందినకాడికి దండుకుంటున్నారు. ప్రభుత్వం నిబంధన ప్రకారం వరి కళ్ళాల్లో కాటా వేసేటప్పుడు 75 కేజీల కాటారాళ్ళతో కాటా పెట్టాల్సి ఉన్నా ఏజెన్సీ ఆ నిబంధనలను తుంగల్లో తొక్కారు. 20 కేజీల రాయితో కాంటా పెట్టి మిగిలిన తూకానికి ధాన్యం పడికట్టి తూకం పెడుతున్నారు. ఇదేంటని రైతులు ప్రశ్నిస్తే రాళ్ళు మోయలేమని, అలా అయితేనే మీ వద్దు కొంటామని అంటున్నారు. పండించిన పంట పచ్చి వడ్లకు ఆరబెట్టి సొసైటీకి అమ్మలేక ( ఆ నిబంధనలు పాటించలేక) విత్తనాలు పరుగు మందులు ఇచ్చిన వ్యాపారికే అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొంది.

### పత్తి వ్యాపారుల ఆగడాలకు అంతేలేదు

పత్తి సీజన్ వచ్చిందంటే వివిధ ప్రాంతాల నుండి దళారీ వ్యాపారులు ఏజెన్సీపై కన్నేస్తారు. ఓ వాహనంలో కాంటా వేసుకుని ఇద్దరు, ముగ్గురు వ్యాపారులు బయలు దేరుతారు. గిరిజన గ్రామాల్లో రైతులు పండించిన పంటకు మంచి గిట్టుబాటు ధర ఇస్తామని చెప్పి బేరసారాలు చేసుకుని తీరా కాటా పెట్టే సమయంలో తమ మెదడుకు పని చెప్తారు. ఎలక్ట్రానిక్ కాటాలో ముందుగానే ఫీడ్ చేసుకుని కేజీ పత్తి, కేజీన్నర వచ్చే విధంగా పథకం ప్రకారం మోసం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇటీవల కాలంలో అక్కడక్కడగా వీరి మోసం బహిర్గతం అవుతుంది. ఇది గమనించిన కొందరు రైతులు తాము దళారీ చేతిలో మోసపోయామని వాపోతున్నారు. గత ఏడాది, ఈ ఏడాది అనేక మంది గిరిజన రైతులు మోసపోయిన ఘటనలు వెలుగుచూస్తున్నాయి. తాజాగా రెండు రోజులు క్రితం చింతగుప్ప దోశిళ్లపల్లి గ్రామంలో ఇలాంటి మోసాలు వెలుగు చూశాయి.

### లైసెన్స్ లేకుండా వ్యాపారం

ధాన్యం, పత్తి, మిర్చి, ఇతర వ్యవసాయ సంబంధిత పంటల కొనుగోలుకు మార్కెటింగ్ శాఖ లైసెన్స్ తూనికల కొలతల శాఖ అనుమతులు తప్పనిసరిగా ఉండాలి. కొనుగోలు చేసిన వాటిని తరించేందుకు తప్పనిసరిగా మార్కెటింగ్ సంబంధించినవే బిల్లులు ఉండాలి. కానీ ఏజెన్సీ ప్రాంతంలో వ్యాపారం నిర్వహించే దళారులకు ఏ ఒక్కరికి ఎటువంటి లైసెన్స్ లేకుండానే వ్యాపారాలు సాగిస్తున్నారు. ఏదో ఒక రైస్ మిల్ పేరిట మిర్చి తరలింపులో రైతుల పేరిటవే బిల్లులు సృష్టించి ఇక్కడి వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులకు, సిబ్బందికి ముడుపులు చెల్లించి వ్యాపారం చేస్తూ పబ్బం గడుపుతున్నారు. వ్యాపారుల చేతిలో రైతులు పలు విధాలుగా మోసానికి గురౌతున్న సంబంధిత వ్యవసాయశాఖ పట్టించుకోకపోవడం గమనార్హం.

### నిద్రావ్యవస్థలో మార్కెటింగ్ శాఖ

ఏజెన్సీ ప్రాంతంలో ఎటువంటి అనుమతులు(లైసెన్స్) లేకుండా దళారి వ్యాపారులు రంగ ప్రవేశం చేసి ఈ ప్రాంతంలో ఎంతో కష్టపడి పండించిన పంటకు దోచుకుపోతుంటే మార్కెటింగ్ శాఖ ముడుపుల మత్తులో కొట్టిమిట్టాడుతుంది. వ్యాపారులు కొనుగోలు చేసిన పంటలను తరలించే క్రమంలో లైసెన్స్ ఉందా వాహన కెపాసిటీ బట్టి సరుకు వేసారా అధిక లోడ్(ఓవర్ లోడ్) వేసారా అని పరిశీలించిన తర్వాత వాహనానికి అనుమతి ఇవ్వాలి, కానీ ఏజన్సీ ప్రాంతంలో ఇవి మచ్చుకు కూడా కనపడవు.. వ్యాపారులు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడిన కొందరూ అధికారులు, సిబ్బంది ఉదాసీనంగా వ్యవహరిస్తూ అనుమతులు ఇచ్చేస్తున్నారు. చర్ల కేంద్రంగా మార్కెటింగ్ కార్యాలయం వెంకటాపురం, వాజేడు, చర్ల ఈ మూడు మండలాలలో విస్తరించి ఉన్నా ఈ ప్రాంత్రంలో జరుగుతున్న చీకటి వ్యాపారాన్ని అరికట్టడంలో పూర్తిగా విఫలం అయ్యింది.

# పట్టణం పాడవుతున్నది

(మొదటి పేజీ తరువాయి..)

మహర్దశ వచ్చిందని అంతా సంబరపడ్డాం. ఐతే ఈ మహత్కార్యానికి ఆదిలోనే హంసపాదు పడింది. భద్రాచలం రోడ్‌లో డ్రైనేజ్ నిర్మాణానికి విఘ్నాలు ఎదురయ్యాయి. రహదారికి ఇరుపైపులా ఉన్న నివాసగృహాల వారు అంతకుముందు సెప్టిక్ ట్యాంకులు కట్టుకోలేదు. ఆ సెవేజ్‌నంతా మురుగునీటిపారుదలకు నిర్దేశించిన సాధారణ డ్రెయిన్‌లోకే వదలడం మూలంగా, దీన్ని తొలగించి దీని స్థానంలో కొత్త డ్రైనేజ్ నిర్మించడానికి వీలుచిక్కలేదు. సేవేజ్‌ని సాధారణ డ్రెయిన్‌లోకి వదలకూడదనే చట్టాన్ని ఇక్కడ వినియోగించి, బలవంతంగా ఆ లెట్రిన్ కనెక్షన్లను తొలగించి కొత్త డ్రైనేజ్ కట్టగలరా ? ఆర్అండ్‌బి అంత ధైర్యం ఉంటుందా ? అంటే అనుమానమే. కాబట్టి ఈవిషయంలో ఇప్పట్లో ముందుకు వెళ్లే పరిస్థితి కనిపించడంలేదు. పులిమీద పుట్ర మాదిరి అదనపు ఖర్చు వచ్చిపడింది. విద్యుత్‌లైన్ల మార్పిడికి.,మంచినీటి కనెక్షన్ల పునరుద్ధరణకు ఎంతలేదన్నా రూ.కోటికి పైగా ఖర్చు కనపడింది. ఈ సెంట్రల్ లైటింగ్‌కోసం తొలుత మంజూరైన డబ్బుకే ఠికాణా లేదు. దీన్ని ఏ ఖాతానుంచి తేవాలి. జరిగేపనికాదు. ఈ పరిస్థితుల్లో భద్రాచలం రోడ్ విస్తరణ, సెంట్రల్ లైటింగ్ ఇప్పట్లో సాగేనా. ఎక్కడికక్కడ తవ్వేసి వదేలేశారు. దీంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.

### రాజమండ్రి రోడ్‌లో చెప్పే పనేలేదు:

ఇక రాజమండ్రి జాతీయ రహదారిలో చెప్పే పనేలేదు. ఇప్పటికే చాలావరకూ డివైడర్‌ని ముక్కుతూ మూల్గుతూ కట్టామనిపించారు. దీనికి వాడిన రాళ్ళను ఆర్అండ్‌బి వారే నాణ్యత బావోలేదని తిప్పికొట్టారు. అయినా వాటితోనే తిరిగి కట్టారు. ఇదేంటని అడిగితే అధికారుల సమాధానం భలే ఉంది. "తిప్పికొట్టిన రాళ్ళలోనుంచి కాస్త మంచిగా ఉన్నవాటిని ఏరాం". ఇదీ వారి విచిత్ర వివరణ. అసలు బాగోలేదనేదీ వారే.,వాటిలో కొన్నింటిని ఏరామని చెప్పేదీ వారే. డివైడర్‌కి వాడిన రాళ్ళ ఉపరితర భాగం ఎటుచూసినా 8నుంచి9 అంగుళాలు కనిపించాలి. మరి ఇక్కడ అలా ఉన్నదో




లేదో ప్రజలే పరిశీలించుకోవాలి.

### లారీ గుద్దితే గుట్టుబయట పడింది :

ఈ డివైడర్‌ని కాకతీయ గేటువద్ద ఓ శక్తివంతమైన లారీ గుద్దింది. దీంతో బేస్‌మెంట్‌తో సహా డివైడర్ కూలిపోయింది. సరే వేగంగా ఢీకొట్టినప్పుడు ఇలా జరగడం సహజం. ఎంత నాణ్యత ఉన్నా తప్పదు. ఐతే ఈ "యుటర్న్" భాగంలో 10 ఎంఎం స్టీల్‌ని వాడమని ఎన్నిసార్లు చెప్పినా కాంట్రాక్టర్ వినలేదని ఓ ఇంజనీర్ ఆఫ్‌ది రికార్డ్ చెప్పారు. అంటే ఎంతోకొంత నిర్లక్ష్యం జరిగిందనే అనుకోవాలి. ఈసమస్యలన్నీ అధిగమించి అశ్వారావుపేట సుందరీకరణ జరిగేదెన్నడో మరి.

### కొత్త ఎంఎల్ఎ కొత్త ప్రతిపాదనలు :

కాగా నియోజకవర్గ హెడ్‌క్వార్టర్‌కి ప్రధానమైన ఈ అభివృద్ధి విషయంలో కొత్త ఎంఎల్ఎ జారె ఆదినారాయణ ముందుకి కొత్త ప్రతిపాదనలు వచ్చాయి. ఖమ్మం రోడ్‌లో డివైడర్ పామాయిల్ ఫ్యాక్టరీదాకా రావాలని, అలానే అటు తెలంగాణా రాష్ట్ర సరిహద్దు దాకా పొడిగించాలని ఆలోచిస్తున్నారు. దీనికి అదనపు నిధులు కావాలికదా. దానికోసం ఎంఎల్ఎ కసరత్తు చేస్తారట. ఈనెల 8న ఈ సెంట్రల్‌లైటింగ్ ప్రగతిమీద ప్రత్యేక సమీక్ష పెడతారట. మరి ఏం జరుగుతుందో.,ఈకొత్త ప్రతిపాదనలకు నిధులు మంజూరవుతాయో లేదో.,వస్తే ఎన్నిరోజుల్లో వస్తాయో.,ఏంటో అంతా అయోమయం. పట్టణం మాత్రం పాడైపోతున్నది.

# భద్రాద్రి రామయ్యకు రాజఖడ్గం,డాలు బహూకరణ



(మొదటి పేజీ తరువాయి..)

ముందుగా శ్రీశ్రీ సత్యాత్మతీర్ధ శ్రీపాదుల వారు రాజఖడ్గానికి మహాసంస్థాన పూజా నిర్వహించి దేవస్థాన ఆవరణంకు తీసుకుని విచ్చేసారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, అర్చకస్వాములు ఘనస్వాగతం పలికారు.శ్రీశ్రీ సత్యాత్మతీర్ధ శ్రీపాదుల వారు ముందుగా ధ్వజస్థంభంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. దేవస్థాన ముఖ్య అర్చకుడు పొడిచేటి రామభద్రాచార్యుల ప్రత్యేక





పర్యవేక్షణలో యాగశాల నందు రాజఖడ్గానికి విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, అగ్నిప్రతిష్ట, ఖడ్గ మంత్ర హోమము, మహాపూర్ణాహుతి, మహా సంప్రోక్షణ పూజా కార్యక్రమాలు జరిపారు. అనంతరం శ్రీశ్రీ సత్యాత్మతీర్ధ శ్రీపాదుల వారు రాజఖడ్గంతో అంతరాలయంలోని ప్రవేశించి శ్రీస్వామి వారి మూలవరులను దర్శించుకున్నారు. అనంతరం బేడా మండపంలో ఆశీనులైన ఉత్సవమూర్తికి అర్చకస్వాములు రాజఖడ్గాన్ని అలంకరించారు. రాజఖడ్గాన్ని చేతపట్టుకున్న శ్రీసీతారాముడిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. అనంతరం శ్రీశ్రీ సత్యాత్మతీర్ధ శ్రీపాదుల వారు దేవస్థాన ముఖ్య అర్చకుడు పొడిచేటి రామభద్రాచార్యులు దంపతులను పట్టువస్త్రాలతో ఘనంగా సన్మానించారు. చివరిగా మఠాధీశులైన శ్రీ 1008 శ్రీశ్రీ సత్యాత్మతీర్ధ శ్రీపాదుల వారు మాట్లాడుతూ .. ప్రతి మనిషిలో చెడు ఆలోచనలు, కామ, క్రోడ వంటి శత్రువులు దాగి ఉంటాయని, అటువంటి శత్రువలను సంహరించి, మానవులను పరిపూర్ణులను చేయడానికి శ్రీస్వామి రాజఖడ్గం పాటుపడేలా స్వామివారిని కోరుతున్నానని అన్నారు.

# వరంగల్ తూర్పులో ముదురుతున్న రాజకీయం

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రాజకీయం వేడెక్కుతోందా అనే ప్రశ్నకు ఇటీవల జరిగిన సంఘటనే ఇందుకు నిదర్శనమని చెప్పవచ్చు. ప్రజా పాలనలో భాగంగా దేశాయిపేట్‌కు విచ్చేసిన మంత్రి కొండా సురేఖ రంగనాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బయటకు వెళ్లే క్రమంలో అదే గ్రామానికిచెందిన పలువురు గ్రామస్తులు ఓ మహిళ కలిసి తమకు ఇచ్చిన పట్టా ఇంటి స్థలాలు వేరే వారికి అమ్ము కుంటున్నారనే వివాదంలో కార్పొరేటర్‌ను ప్రశ్నిస్తే ఆ ప్రశ్నించిన మహిళను కులం పేరుతో దూషించారని అసభ్యకరంగా మాట్లాడుతున్నారని ఆరోపిస్తూ స్థానిక కార్పొరేటర్ సురేష్ జోషిపై మంత్రికి ఫిర్యాదు చేశారు. అందుకు మంత్రి కొండా సురేఖ మీ సమస్యను సంబంధిత స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసి వరంగల్ ఏసీపిని సంప్రదించాల్సిందిగా వారికి సూచించారు. ఈ ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని పోలీసులను ఆదేశించారు. అనంతరం ఫిర్యాదు చేసే సదరు మహిళతో పాటు పలువురు సాక్ష్యులు వెళ్లి స్థానిక పోలీసు స్టేషన్‌లో శుక్రవారం రాత్రి ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదు చేశారు.

### ఆరోపణలపై స్పందించిన కార్పొరేటర్

ఇది కేవలం రాజకీయ కక్ష సాధింపేనని ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజా క్షేత్రంలో ఉండే తాను ఏ మహిళతోనూ ఎవరితోనూ అసభ్యకరంగా మాట్లాడడం గాని, ఇంటి స్థలాలు అమ్ముకోవడం కాని చేయలేదని అన్నారు. పార్టీలకు అతీతంగా పని చేశానని వివరణ ఇస్తూనే గతంలో కూడా ఇలాంటి రాజకీయ బెదిరింపులు జరిగాయని, ప్రతిపక్షంగా ఉండడం కూడా ఇష్టం లేకపోతే తన కార్పొరేటర్ పదవికి రాజీనామా చేయడానికఇ సిద్ధంగా ఉన్నానని ఈ విషయంపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలని మీడియా సమావేశంలో పోలీసులను కోరారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి కక్ష సాధింపు రాజకీయాలకు స్వస్తి పలకాలని మీడియా సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

# అర్హులైన దరఖాస్తులందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి

ప్రభాతవార్త- సుబేదారి:

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, రైతుభరోసా, చేయూత గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు మొదలైన పథకాలను పొంద డానికి ఈ సభలను నిర్వహించడం జరుగు తుందని 63వ డివిజన్ వాటర్ ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేద వారికి సంక్షేమ పథకాలు అందించినప్పుడే ఈ రాష్ట్రము, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మహిళల కోసం ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా మెరుగైన రాజీవ్ ఆరోగ్యశ్రీపథకాన్ని కూడా అమలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీలను అమలు చేస్తోందని, ప్రజలకు హామినివ్వడం జరిగింది. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని అన్నారు. ప్రజలకు చేరువగా పాలనను అందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందుకే ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాలను చేపడుతుందన్నారు. రాష్ట్రంలోని నిజమైన లబ్ధిదారులకు దశల వారిగా, నిర్ణీత కాల వ్యవధిలో సామాజిక భద్రత కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, ఆరు గ్యారంట నెరవేర్చడం ప్రభుత్వ బాధ్యత అని వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలి

*కోదాడ రూరల్, జనవరి 6 ప్రభాతవార్త*



స్థానిక న్యూ విజన్ పాఠశాలలో శనివారం ఫైర్‌లెస్ వంటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వహణ ఉద్దేశ్యాన్ని పాఠశాల డైరెక్టర్ కార్తీక్ రాజా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులతో వంట చేయించడమనేది కేవలం వంట మాత్రమే కాదని వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానకి ఉపయోగపడుతుందన్నారు. పోషక విలువలతో కూడిన ఆహారం గురించి తెలియడంతో పాటు జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండేందుకు ఉపయోగపడుతుందని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆకలి సమస్య, ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఆహారాన్ని ఎలా వృధా చేస్తున్నారు అనే దాని గురించి, ఇంధన శక్తిని పొదుపు చేసుకోవడం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారు తయారు చేసిన వంటలలోని పోషక విలువల గురించి వివరించారు.

## మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో సన్మానం

*కోదాడ రూరల్, జనవరి 6 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక ఉత్తమ పోలీస్ సేవా పథకానికి ఎంపికైన కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ సోమపంగు శ్రీనివాస్‌ను మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఎంఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ సోమపంగు శ్రీనివాస్ ఉత్తమ పోలీస్ సేవా పథకానికి ఎంపిక కావడం ఎంతో గర్వకారణమన్నారు. భవిష్యత్‌లో మరెన్నో సేవా అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరివేణుల లెనిన్, ఏపూరి పర్వతాలు, చేకూరి రమేష్, అమరబోయిన వెంకటరత్నం, యలమర్తి శౌరి, నందిపాటి సైదులు, ఆనంద్, అన్నెపంగు బుచ్చయ్య, గంధం బుచ్చారావు, ముసుగు బాబు తదితరులు పాల్గొన్నారు.

## నాయకుల సంతాపం

*నడిగూడెం, జనవరి 6 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన సిపిఎం నాయకులు జూలూరి గంగాచారి మృతి పట్ల మండల సిపిఎం, కాంగ్రెస్ నాయకులు సంతాపం తెలిపారు. ఆయన పార్థీవదేహంపై సిపిఎం పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించారు. మొదటి నుండి పార్టీలో పనిచేస్తూ ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్న గంగాచారి మృతి పార్టీకి తీరనిలోటన్నారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బీరవెల్లి సీతారాంరెడ్డి, వార్డు సభ్యులు లతీఫ్‌బాబు, నాయకులు అనంతుల కృష్ణయ్య, మల్లెల వెంకన్న, రెంటాల శ్రీను, వీరబాబు, కొప్పుల శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా గంగాచారి మృతి తీరని లోటని మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏపూరి సుధీర్ అన్నారు. మృతి పట్ల సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు.

## అతిథి అధ్యాపకుల పోస్టులకు ధరఖాస్తు చేసుకోవాలి

*కోదాడ రూరల్, జనవరి 6 ప్రభాతవార్త*

స్థానిక కెఆర్ఆర్ ప్రభుత ్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న జువాలజి, కెమిస్ట్రీ అధ్యాపక పోస్టులకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం. నాగు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నెట్, సెట్, పిహెచ్‌డిలతో పాటు టీచింగ్ అనుభవం ఉన్న వారికి ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. ధరఖాస్తు చేసుకునే అభ్యర్థులలో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు పీజిలో 50 శాతం, ఓసి, బిసి అభ్యర్థులకు 55 శాతం మార్కులు ఉండాలన్నారు. ఈ నెల 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు ధరఖాస్తులను కళాశాలలో అందించాలన్నారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్ 95427 31841ను స ంప్రదించాలన్నారు.

## ఉపముఖ్యమంత్రిని మర్యాదపూర్కంగా కలిసిన నాయకులు

*నడిగూడెం, జనవరి 6 ప్రభాతవార్త*



మునగాల మండలం బరాఖత్‌గూడెం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఉపముఖ్యమంత్రిగా పదవి భాద్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారిగా రావడంతో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చి ఆయనను కలిశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డితో పాటు ఎఖ్లాస్‌ఖాన్‌పేట ఉపసర్పంచ్ దేవబత్తిని రమేష్‌ప్రసాద్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ధరఖాస్తుల పరిశీలన

*నడిగూడెం, జనవరి 6 ప్రభాతవార్త*



మండలంలోని కాగిత రామచంద్రాపురం గ్రామంలో అభయహస్తం గ్యారెంటీ ధరఖాస్తులను శనివారం జిల్లా పరిషత్ సాంఘిక సంక్షేమ స్థాయి సంఘాల చైర్‌పర్సన్, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. అర్హులందరికీ పథకాలు వర్తించేలా చూస్తామన్నారు. ఈ కార ్యక్రమంలో రామచంద్రాపురం మాజీ సర్పంచ్ నాగిరెడ్డి లింగారెడ్డి, నీలకంఠం వెంకటేశ్వర్లు, ఉపేందర్, కార్యదర్శి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ డ్రైవర్ల యూనియన్ వారి ఆర్థిక సహాయం

*అనంతగిరి, జనవరి 6 ప్రభాతవార్త*

మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామానికి చెందిన సీనియర్ ట్రాక్టర్ డ్రైవర్ బొడ్డుపల్లి యాకోబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గ్రామానికి చెందిన తోటి డ్రైవర్లు అందరూ కలిసి వారి యూనియన్ ఆధవర్యంలో ర. 18 వేల నగదును మృతుని భార్య బొడ్డుపల్లి వసంతకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు యూనియన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు బొడ్డుపల్లి శ్రీనివాసరావు, ప్రవీణ్, ఆకారపు కిరణ్, కొల్లు సుబ్బారావు, నందిగామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఉపముఖ్యమంత్రిని కలిసిన పోలీస్ కమీషనర్



*క్రైమ్ ఖమ్మం,ప్రభాతవార్త జనవరి 06*

: తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక శాఖా మంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఖమ్మం జిల్లా పోలీస్ కమీషనర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన సునీల్‌దత్ శనివారం స్వయంగా కలిసి మర్యాద పూర్వకంగా పూలమొక్కను అందచేశారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న భట్టి విక్రమార్కకు పుష్పగుచ్ఛాన్ని అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

## కోటేశ్వరరావుకు పరిశ సీతారత్నం ట్రస్ట్ ఆర్థిక సాయం

*ముదిగొండ,జనవరి 6, ప్రభాతవార్త :*



కేంద్రమైన ముదిగొండ గ్రామానికి చెందిన ఆంధ్రప్రభ విలేకరి ఉప్పు కోటేశ్వరరావు అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నారు. పరిశ సీతారత్నం చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య (విశ్రాంతి ఉపాధ్యాయులు) కోటేశ్వరరావు నివాసాన్ని శనివారం సందర్శించి ఆయనను పరామిర్శంచి చెక్ రూపేనా రూ. 15వేలు ఆర్థిక సాయం అందించే సహ హృదయాన్ని చాటుకున్నారు. పరిశ పుల్లయ్య తన సతీమణి సీతారత్నం చారిట్రబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురుకు చేయూతగా నిలిచారు. తనకు ఆర్థిక సాయం చేసిన పుల్లయ్యకు కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కందిమల్ల వీరస్వామి, కోశాధికారి నూకల వెంకటరమణ, గౌరవ సలహాదారులు పుచ్చకాయల అచ్చుతరావు, వనం కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ మహిళా నాయకురాలు చిలకమ్మ మృతి

*కామేపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ మహిళా నాయకురాలు గట్ల చిలకమ్మ మృతి తీరని లోటు అని సీపీఐ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏపూరి బ్రహ్మం, పార్టీ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు శనివారం పేర్కొన్నారు. చిలకమ్మ పార్టీలో సుదీర్ఘకాలం క్రియాశీలక పాత్రను పోషించారని తెలిపారు. ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. చిలకమ్మ ఆశయ సాధనకు కృషి చేస్తామని వారుఅన్నారు.

## పేద విద్యార్థులకు మెరుగైన విద్య అవకాశాలు



*కామేపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:*

టీఎస్ యుటీఎఫ్ 2024 క్యాలెండర్‌ను శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కామేపల్లిలో హెచ్ఎం శైలకుమారిచే ఆవిష్కరించారు. సంఘం మండల ప్రధాన కార్యదర్శి వట్టికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని, ప్రభుత్వ విద్యా రంగాన్ని పటిష్ట పరచుకొని పేద విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు లభించేలా కృషి చేయాలని ఈ సంవత్సరంలోనైనా ప్రమోషన్, బదిలీలు చేపట్టి ఉపాధ్యాయుల మనోభావాలు గౌరవించాలని కోరారు.




# దుమ్ముగూడెం మండలంలో 16,308 ధరఖాస్తులు స్వీకరణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామసభలు సందర్భంగా దుమ్ముగూడెం మండలంలో నిర్వహించిన గ్రామసభల్లో 16,308 ధరఖాస్తులను స్వీకరించినట్లు దుమ్ముగూడెం ఎంపీడీవో జీ.ముత్యాలరావు తెలిపారు. గత నెల 28వ తేదీ నుండి ప్రారంభం అయిన గ్రామసభలు 8 రోజుల పాటు నిర్వహించారు. 8వ రోజు శనివారం పర్ణశాల, మారాయిగూడెం, కాశీనగరం, పెద్దకమలాపురం, లక్ష్మీనగరం గ్రామపంచాయతీల పరిధిలో ప్రజా పాలన గ్రామసభలు జరిగాయి. 8వ రోజు జరిగిన గ్రామసభల్లో 48, 74 దరఖాస్తులను ప్రజల నుండి అదికారులు స్వీకరించారు. ఈ గ్రామసభల్లో దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్‌రావు, ఎంపీడీవో జీ.ముత్యాలరావు, ఏవో నవీన్‌కుమార్, ఎంఈవో సున్నం సమ్మయ్య, ఏఈలు శ్రీరాం, దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మలు ఈ గ్రామసభల్లో పాల్గొనగా రాజ్‌సుహాస్ ఆరు గ్రూపుల టీం లీడర్లుగా ఏర్పడి గ్రామసభల్లో ధరఖాస్తులను స్వీకరించారు.



-గ్రామసభలను పరిశీలించిన ఆర్డీవో

దుమ్ముగూడెం మండలంలో శనివారం నిర్వహించిన గ్రామసభలను భద్రాచలం ఆర్డీవో మంగీలాల్ పరిశీలించారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామపంచాయతీ గ్రామసభలు దుమ్ముగూడెం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగాయి. ఈ గ్రామసభలను ఆయన సందర్శించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.

## రైతులకు మిర్చిసాగుపై అవగాహన

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



దివ్యశక్తి వారి మిర్చి ప్రదర్శన క్షేత్రం శనివారం బూర్గంపహాడ్ మండలంలోని ఇరవెండి గ్రామంలో జరిగింది. ఈ ప్రదర్శన కేంద్రంలో ఈ శక్తి -54 రకం వైరస్, నల్లిని తట్టుకునే విధానాన్ని వివరించారు. ఈ ప్రదర్శన కేంద్రంలో 350పైగా రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామ్‌సాయి ఆగ్రోస్ భద్రాచలం ఆలస్యం శంకర్, దివ్యశక్తి కంపెనీ ప్రతినిధి చల్లభాయ్ పటేల్, సురేష్, నరేంద్ర, పాల్గొన్నారు.

## ముగిసిన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త: అభయ హస్తం ఆరు గ్యారెంటీల కార్యక్రమంలో గ్రామ పంచాయతీలలో ప్రజల వద్ద నుంచి డిసెంబర్ 28వ తేదీ నుండి ఈనెల 6వ తేదీ వరకు మండల పరిధిలోని 18 గ్రామపంచాయతీలలో దరఖాస్తుల స్వీకరించారు. శనివారం మండల పరిధిలోని సారపాక కోయగూడెం సోంపల్లి గ్రామ పంచాయతీల పరిధిలో దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల వివరాలు సారపాక 5691, కోయగూడెం 322, సోంపల్లి 390, మొత్తం 6403 స్వీకరించారు. డిసెంబర్ 28 నుండి ఈనెల 6వరకు మొత్తం 18,785 దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తిరుమల చారి, ఎంపీడీఓ వివేక్రామ్, ఎంపీఓ సునీల్ శర్మ, వ్యవసాయ శాఖ అధికారి శంకర్, కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఐకేపీ సిబ్బంది, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలోని ముసాయిదా ఓటర్ల జాబితా అన్ని పోలింగ్ కేంద్రాలలో బూత్ లెవెల్ అధికారులతో ప్రచురించామని, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ఓటర్లు వినియోగించుకోవాలని, దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20, 21వ తేదీలలో రెండు రోజుల పాటు బూత్ లెవెల్ అధికారులు ఉదయం 10 గంటల నుండి సంబంధిత పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉంటారని, ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని, అందుకోసం ఫారం 6ను పూర్తి చేసి బూత్ లెవెల్ అధికారికి గాని, ఆన్‌లైన్ పోర్టల్‌లో గాని నమోదు చేసుకోవాలని, మరణించిన ఓటర్లు, డబుల్ ఓట్లు ఉన్న ఓటర్లు గ్రామం నుండి శాశ్వతంగా వలస వారిని ఓటర్ల జాబితా నుండి తొలగించుటకు ఫారం 7ను ధరఖాస్తు చేసుకోవాలని, ఓటర్ కార్డులో ఏమైనా తప్పులు ఉన్నా ఒక పోలింగ్ కేంద్రం నుండి ఇంకొక పోలింగ్ కేంద్రానికి బదిలీ చేసుకోవాలన్న, ఫారం 8లో ధరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఫిబ్రవరి 2వ తేదీ వరకు ధరఖాస్తులన్ని స్వీకరించి విచారణ పూర్తి చేస్తామని, ఫిబ్రవరి 8న తుది ఓటర్ల జాబితా ప్రచురణ చేయడం జరుగుతుందని, సహాయ ఓటర్ల నమోదు అధికారి దుమ్ముగూడెం తహసిల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మినీ లారీపై నుండి పడి వ్యక్తి మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : మండల పరిధిలోని మారాయిగూడెం, చెరుపల్లి గ్రామం వద్ద పత్తి లోడ్‌కు అని వచ్చిన ఒక వ్యక్తి ప్రమాదవశాత్తు డీసీయం మినీ లారీపై నుండి కింద పడి తీవ్రగాయాలై మృతిచెందిన సంఘటన శనివారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. భద్రాచలం తుమ్మలనగరంకు చెందిన పేరాల శేఖర్ (35) తన భార్య అంజితో కలిసి బ్రతుకుదెరువు కోసం ఎటపాక మండలం గన్నవరం గ్రామానికి వెళ్లి కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఎప్పటి లాగే శనివారం ఉదయం పత్తి లోడ్‌కు అని తన గ్రామస్తులతో కలిసి ఏపీ39వై7191 నెంబర్ గల డీసీయం మినీ లారీపై దుమ్ముగూడెం మండలం మారాయిగూడెంకు కూలీ పనులకు వచ్చాడు. కొంతమంది కూలీలు, క్యాబిన్‌లో కూర్చోగా మరికొంతమంది క్యాబిన్‌పైగా కూర్చోని వెళ్తుండగా డీసీయం లారీని డ్రైవర్ అతి వేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ చెరుపల్లి గ్రామసమీపంలో మూలమలుపు వద్ద వేగంగా వెళ్లడంతో క్యాబిన్‌పై ఉన్న పేరాల శేఖర్ అదుపు తప్పి కిందకు పడ్డాడు. లారీ వెనుక టైరు కింద పడగా శేఖర్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రుడిని భద్రాచలం తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందాడు. మృతుడి భార్య అంజలి ఫిర్యాదుపై దుమ్ముగూడెం ఏఎస్సై సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

## అక్రమ టేకు కలప పట్టివేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం అటవీ రేంజ్ అధికారి కనకమ్మ ఆధ్వర్యంలో అటవీ శాఖ సిబ్బంది శుక్రవారం అర్ధరాత్రి అక్రమ కలప తరలిస్తున్న వారిపై దాడి చేసి పట్టుకున్నారు. మండల పరిధిలోని జిన్నెలగూడెం గ్రామం నుండి గోదావరి ఒడ్డుకు అక్రమ టేకును తరలిస్తున్న సమాచారంతో ఈ దాడులు చేశారు. ఈ దాడుల్లో 8 టేకుమొద్దులు, ఆటో, మూడు ద్విచక్రవాహనాలను అటవీ సిబ్బంది స్వాధీన పరుచుకుని దుమ్ముగూడెం అటవీ రేంజ్ కార్యాలయానికి తరలించారు. పట్టుకున్న కలప విలువ సుమారు రూ.1లక్ష ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఈ దాడులో డీఆర్‌వో జీ.శోభన్, ఎఫ్‌బీవో ఎస్.రాజేష్, ఎఫ్‌బీవో ఎం.వెంకటరత్నం, ఎఫ్‌బీవో బీ.విజయ, సిబ్బంది, బీ.బీముడు, జీ.సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాల దేవాలయాన్ని సందర్శించిన సినీ నటులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలను విరూపాక్షలో నటించిన సెకండ్ హీరోయిన్ సోనిసింగ్, బిగ్‌బాస్ సిజన్ 5లో పాల్గొన్న జశ్వంత్, పడాల జెస్సీ, నటుడు సిద్ధూరామ్, సాయిరాం శనివారం సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీసీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం పక్కనే ఉన్న పంచవటి కుటీరాన్ని, సీతమ్మవారి నారచీరల ప్రదేశాన్ని సందర్శించారు. పర్ణశాల చరిత్రను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ తేదీని జనవరి 10 వరకు పొడిగించాలి

### -సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి విజ్ఞప్తి


భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజాపాలన గ్రామసభల దరఖాస్తుల స్వీకరణ చివరి తేదీని జనవరి 10 వరకు పొడిగించాలని సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించిందని, మధ్యలో సెలవులు రావడం వల్ల అనేకమంది ప్రజలు దరఖాస్తులు పెట్టుకోవడంలో ఇంకా వెనకబడి ఉన్నారని, అందుకోసం ఆరు గ్యారెంటీల కొరకు దరఖాస్తుల స్వీకరణను ఈనెల 10 వరకు పొడిగించాలని, అన్ని మండల ఆఫీసులు గ్రామపంచాయతీలు వద్ద కౌంటర్లు ఏర్పాటు చేసి జనవరి 10 వరకు దరఖాస్తులు తీసుకోవాలని ఆయన కోరారు. మరో నాలుగు రోజులు సమయం పొడిగించడం వల్ల ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందడానికి అవకాశం ఏర్పడుతుందని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు కోటి విష్ణువర్ధనాచార్యులు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి: యుటిఎఫ్




బోనకల్, జనవరి 06, (ప్రభాతవార్త)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం బోనకల్‌లో ప్రీతం అధ్యక్షన మండల మహాసభ జరిగింది. ఈ మహాసభల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం రద్దుచేసి శాస్త్రీయ, లౌకిక విలువలతో కూడిన విద్యా విధానం రూపొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానాన్ని తిరస్కరించాలని కోరారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సర్వశిక్ష, కేజీబివి, గురుకులాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని, ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని కోరారు. పాఠశాలల ఖాళీల్లో విద్యావాలంటీర్లు నియమించి విద్యార్థుల విద్యాభ్యాసానికి నష్టం లేకుండా చూడాలని, స్కావెంజర్లను నియమించాలని, నిలిచిపోయిన పదోన్నతులు బదిలీలు పూర్తి చేయాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని, భోజనం రేట్లు పెంచి బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. 317 జీఓ అమలు వల్ల స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, పాఠశాలలో ఖాళీల భర్తీకి మెగా డిఎస్సి నిర్వహించాలని కోరారు. మహాసభల ప్రారంభానికి ముందుగా టిఎస్ యుటిఎఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు ఎంసిఆర్ చంద్రప్రసాద్ ఆవిష్కరించారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన రాంబాబు, అనితలను ఈ సందర్భంగా సన్మానించారు. వట్టికూటి మురళి రచించిన కాలం జీవన నాదం కవితా సంపుటిని ఆవిష్కరించి రచయిత మురళిని సన్మానించారు. బోనకల్ హైస్కూల్ నుంచి పదోన్నతి పొందిన శ్రీనివాసరావును సత్కరించారు. ఈ మహాసభలో జిల్లా నాయకులు వల్లకొండ రాంబాబు, షేక్ నాగూర్ వలీ, లక్ష్మణ్‌రావు, అంజనేయులు, రామకృష్ణ, బాబు, రమేష్, సౌభాగ్యలక్ష్మి, అనిత, రంగారావు, పుల్లారావు, నర్సింహారావు, లక్ష్మి, రాణి, శ్రీనివాసరావు, మండల నోడల్ అధికారి పుల్లయ్య, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## విక్రమార్కకు మండల కాంగ్రెస్ కమిటీ సన్మానం

ఎర్రుపాలెం,జనవరి 6, (ప్రభాతవార్త) :

తెలంగాణలో ఇందిరమ్మ రాజ్య స్థాపన కోసం ఆదిలాబాద్ నుండి ఖమ్మం వరకు 1365కిలోమీటర్ల పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని విజయ తీరాలకు తీసుకువెళ్ళిన మధిర ముద్దుబిడ్డ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆర్థిక, ప్రణాళిక, ఇంధన మంత్రిత్వ శాఖల బాధ్యతలు తీసుకొని ఎర్రుపాలెం వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బనిగండ్లపాడు గ్రామంలో ఘనంగా సన్మానం చేశారు. మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, అన్ని గ్రామాల కాంగ్రెస్, సీపీఐ తెలుగుదేశం, వైఎస్ఆర్ సీపీ, వైఎస్ఆర్ టీపీ మండల నాయకులు పెద్ద ఎత్తున అభిమాన నాయకుడికి సన్మానం చేశారు. శాలువాలు కప్పి పూలమాలలు వేసి అభిమానంతో ముంచెత్తారు. కార్యకర్తలు చూపిన అభిమానానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, స్థానిక సంస్థల కాంగ్రెస్ కాంటెస్ట్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాయల నాగేశ్వరరావు, ఎర్రుపాలెం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఐలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, బండారు నర్సింహరావు, టి నాగిరెడ్డి, మల్లెల లక్ష్మణరావు, శీలం శ్రీనివాసరెడ్డి, రాజీవ్‌గాంధీ అనిమల్ కృష్ణారావు, గోవర్ధన్‌రెడ్డి, శీలం వెంకటరామిరెడ్డి, కడియం శ్రీనివాసరావు, కుక్కల కోటేశ్వరరావు, చెన్నకేశవరావు, ఎలమందలు నాగేశ్వరరావు, పాండురంగారావు, తదితర నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయంః ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి




హాలియా, ప్రభాతవార్త, జనవరి 6ః

పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. శనివారం అనుముల మండలం తిమ్మాపురం గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. అదే విధంగా సామాన్యులు ఇబ్బంది పడొద్దని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈసందర్బంగా లబ్దిదారులు దరఖాస్తులను ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డికి అందజేశారు. అనంతరం జైవీర్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జయశ్రీ, నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, కుందూరు రాజేందర్‌రెడ్డి, కట్టెబోయిన అనిల్‌కుమార్, గానుతల వెంకటమ్మసోమిరెడ్డి, అనితరమేష్, గుర్రం అమరేందర్‌రెడ్డి, గుర్రం లింగారెడ్డి, బద్దెపాక విఘ్నేష్, గాదె శ్రీను, పరికి రవి, వడ్డె లింగారెడ్డి, పల్లెర్ల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణ

బోనకల్, జనవరి 06, (ప్రభాతవార్త)



టిఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల కమిటీ అధ్యక్షుడిగా చిరునోముల హరిజనవాడ ప్రాథమిక పాఠశాలకు చెందిన భూపతి ప్రీతం, ప్రధాన కార్యదర్శిగా మండల పరిధిలోని రావినూతన గ్రామ నివాసం బ్రాహ్మణపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుగులోత్ రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బి.సౌభాగ్యలక్ష్మి, పి.గోపాల్‌రావు, కోశాధికారిగా కంభం రమేష్, కార్యదర్శులుగా ఎంసిఆర్ చంద్రప్రసాద్, ఆలస్యం పుల్లారావు, జెసిహెచ్ రంగారావు, టి.లక్ష్మి, చిట్టాల కోటేశ్వరరావు, పి.రాణి, ఆడిటర్‌గా పి.నర్సింహరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు మరో 21 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## అర్థిక సహాయం అందజేసిన బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్

హాలియా, ప్రభాతవార్త, జనవరి 6ః



హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట 1వ వార్డుకు చెందిన బాబు కుమారుడు మహ్మద్ జావిద్ రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలుకి సర్జరీ చేయించు కున్నాడని శనివారం బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పరామర్శించారు. ఈసందర్బంగా వారి అర్థిక ఇబ్బందులను తెలుసుకొని 5వేలరూపాయల అర్థిక సహాయాన్ని కూడా అందజేశారు. అదే విధంగా హాలియాలోని లక్ష్మీనర్సింహ గార్డెన్స్‌లో నిర్వహించిన మాజీ సింగిల్ వీండో చైర్మన్ బెదుడూరి వెంకటరెడ్డి కుమారుడు భానుచందర్‌రెడ్డి జయదీపికల వివాహానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్ ప్రభావతిసంజీవరెడ్డి, అంజాద్‌ఖాన్, ధ్డం సజ్జన్, అబ్దుల్‌కరీం, ఇద్దం లింగస్వామి, అనుముల కోటేష్, గజ్జల శివానందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

చౌటుప్పల్, జనవరి 6 ప్రభాతవార్త



పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి తాడూరి వెంకటరెడ్డి అన్నారు. ప్రజా పాలన గ్రామ సభల్లో భాగంగా శనివారం చిన్నకొండూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలపై లబ్దిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. సర్పంచు బక్క స్వప్న శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రంలో ఎంపిడిఒ సందీప్‌కుమార్, వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, ఎంపిటిసి వెంకటేశం, ఆదిమూలం నందీశ్వర్ తదితరులున్నారు.

## డీఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన జోగారావు



పాల్వంచ క్రైం, జనవరి 6 - (ప్రభాతవార్త):

పాల్వంచ డీఎస్పీ వెంకటేష్‌ను డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చాన్ని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## హామీలను వెంటనే అమలు చేయాలి

...సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య

మర్రిగూడ,6జనవరి,(ప్రభాతవార్త):




కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. శనివారం మర్రిగూడ మండలంలో సిపిఎం పార్టీ మండల కమిటి సమావేశం నీలకంఠ రాములు అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో జరిగింది. సమావేశంలో యాదయ్య మాట్లాడుతూ అధికారంలోకి రాగానే పేదలకు ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పడం జరిగిందని,ప్రజా పాలనలో ప్రజల వద్ద తీసుకున్న దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వ వాగ్దానాలను అమలు చేయాలని అన్నారు. అదేవిదంగా గ్రామాలలో ఉన్న భూమి లేని నిరుపేదలకు గుర్తించి ప్రభుత్వ బంజరాయి భూములను ఇవ్వాలని కోరారు.గత కొంతకాలంగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్నవారికి అసైన్‌మెంట్ పట్టాలు అందజేయాలని డిమాండ్ చేశారు. చర్లగూడెం ముంపు బాధితులకు నష్టపరిహారం ఇచ్చిన తరువాతనే పనులు పూర్తి చేయాలన్నారు




## ఎమ్మెల్సీ ఓటుహక్కుకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

**తహసీల్దార్ వీరభద్రప్రసాద్**

పినపాక, జనవరి 06, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఓటుహక్కు కోసం మండలంలో అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ వీరభద్రప్రసాద్ తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఓటుకు అర్హులైన వారు 2023 నవంబర్ ఒకటి నాటికి వారు డిగ్రీ అయిన వారు, డిగ్రీ ఒరిజినల్ , ఓటర్ ఐడి, పాస్‌ఫోటో, ఆధార్ కార్డు, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గత సంవత్సరంలాగా డిగ్రీ అయి పోయి మూడు సంవత్సరాలు లేదా ఐదు సంవత్సరాలు అనేనిబంధన ఎత్తి వేయడం జరిగిందన్నారు. అర్హత కలిగిన వారు ఎమ్మెల్సీ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పేదరిక నిర్మూలన - సామాజిక బాధ్యతపై అవగాహన

కొత్తగూడెం, జనవరి 6 - ప్రభాతవార్త:




ప్రజలకు పని కల్పన, పోషకాహార భద్రత, అందరికీ ఉచిత విద్య అమలు ద్వారా మాత్రమే సమాజం ఆరోగ్యంగా, పేదరికానికి దూరంగా జీవించగలుగుతారని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు., శనివారం పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన న్యాయ అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. పేద పిల్లలకు ఉచిత విద్యను అందించడంతో భవిష్యత్తులో వారికి ఆర్థిక ఆదాయం పెరగడం, పేదరికం, నిరుద్యోగంను తగ్గించవచ్చని అన్నారు. ఆర్థిక ఆదాయం పెరగడం, పేదరికం, నిరుద్యోగంను తగ్గించవచ్చని తెలిపారు. ఆర్థిక అసమానత్వంను తగ్గించడం, బడుగు బలహీన వర్గాల సుస్థిరాభివృద్ధికి కృషి చేయడం కోసం ప్రభుత్వాలు పాటుపడాలని కోరారు. అనంతరం జరిగిన ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో శిరీష, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిలర్ నిరంజన్‌రావు, కళాశాల చైర్మన్ డాక్టర్ భరత్‌కృష్ణ, కాలేజీ డైరెక్టర్ అవని, కరస్పాండెంట్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికురాలిని ఆదుకోవాలి

కొత్తగూడెం, జనవరి 6 - ప్రభాతవార్త:

రామవరంలోని హైస్కూల్‌లో వంట చేస్తూ ప్రమాదానికి గురైన కార్మికురాలు శంకరమ్మను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మీ డిమాండ్ చేశారు. రామవరంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను పరామర్శించారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఆర్థిక సాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండూరి ప్రభావతి, శిరీష ఉన్నారు.



## పాల్వంచలో రిజిస్ట్రేషన్ ప్రక్రియపై దృష్టి సారించాలి

**- కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**

**- కలెక్టర్, రెవెన్యూ అధికారులతో సమీక్షించిన కూనంనేని**

కొత్తగూడెం, జనవరి 6 - ప్రభాతవార్త:



కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శనివారం సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాతో కలిసి కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల, రెవెన్యూ అధికారులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆమెకు పుష్పగుచ్ఛాన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పాల్వంచ పరిధిలోని సర్వే నంబర్ 444, 817, 727, 999 తదితర సర్వే నంబర్ల పరిధిలో స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిచిపోయిందని, దీంతో స్థల, గృహ యజమానులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సాంకేతిక ఇబ్బందులను త్వరితగతిన అధిగమించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు, ప్రజాపాలన గ్రామసభలు విజయవంతంగా నిర్వహించడం పట్ల అభినందనలు తెలిపారు.

## ధర్మరాజుకు ఘన నివాళులర్పించిన ప్రముఖులు

కొత్తగూడెం, జనవరి 6 - ప్రభాతవార్త:



సీనియర్ జర్నలిస్టు సుగుణారావు తండ్రి ధర్మరాజు ఇటీవల మరణించారు. శనివారం సుజాతనగర్ మండలం సింగభూపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఆయన సంస్మరణ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని సంతాపం తెలిపారు. ప్రముఖ ప్రజాకవి జయరాజు, బాలోత్సవ్ జాతీయ కన్వీనర్ వాసిరెడ్డి రమేష్‌బాబు, మెడికేర్ అధినేత డాక్టర్ ఉపేందర్‌రావు, విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ బి.కృష్ణయ్య, పర్యావరణ వేత్త మొక్కల వెంకటయ్య, సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్, ఆర్అండ్‌బీ ఈఈ భీమ్లా, మేరెడ్డి జనార్ధన్‌రెడ్డి, సినీ గాయకులు మల్లేష్, జేబీ శౌరి, మండె వీరహనుమంతరావు, నాగా సీతారాములు, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనతో ప్రజల వద్దకు ప్రభుత్వం

**- కొత్వాల శ్రీనివాసరావు**

పాల్వంచ, జనవరి 6 - ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ, సీఎం కేసీఆర్ ప్రజలను ఇచ్చిన హామీల అమలుకుగాను ప్రజాపాలనతో ప్రభుత్వంను, అధికారులను ప్రజల వద్దకు తీసుకొచ్చారని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం ప్రజాపాలన సభల చివరి రోజున, పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని, పాయకారి యానంబైలు గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామసభల్లో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో కనకదుర్గ, ఏవో శంభోశంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలె జానకిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్ యర్రంశెట్టి మధు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల చేసిన కలెక్టర్

కొత్తగూడెం, జనవరి 6 - ప్రభాతవార్త:



శనివారం జిల్లా ఓటర్ల ముసాయిదా జాబితాను కలెక్టర్ ప్రియాంక ఆల ప్రకటించారు. ముసాయిదా ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే నిర్దేశిత ప్రొఫార్మాలో తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని ఐదు నియోజకవర్గాలైన పినపాక, ఇల్లెందు, కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గాల్లో మొత్తం 9,72,858 మంది ఓటర్లు ఉన్నారని, వారిలో 4,74,520 మంది పురుషులు, 4,98,290 మంది మహిళలు, 48 మంది థర్డ్ జెండర్లు, 53 మంది ఎన్ఆర్ఐలు, 728 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా వెంటనే తెలియజేయాలని అన్నారు.

## ఘనంగా ముగిసిన రాష్ట్రస్థాయి గిరిజన క్రీడోత్సవాలు

**- బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే కూనంనేని**

పాల్వంచ, జనవరి 6 - ప్రభాతవార్త:



గత మూడు రోజులుగా స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసానిలో జరిగిన రాష్ట్రస్థాయి 4వ గిరిజన క్రీడోత్సవాలు శనివారంతో ముగిశాయి. ఈ ముగింపు సమావేశానికి ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, స్టేట్ స్పోర్ట్స్ ఆఫీసర్లు జ్యోతి, గోపాలరావు, రమేష్, మీనారెడ్డి, కృష్ణ, చందన్, చంద్రమోహన్, జహీరుద్దీన్, నరసింహారావు, రూపాదేవి, నాగేశ్వరరావు, చందు, వీర నాయక్, శారద పాల్గొన్నారు. అండర్ 17 వాలీబాల్ ఫైనల్ మ్యాచ్‌ను పీవో ప్రారంభించి విద్యార్థులతో కలిసి ఆడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ గిరిజన విద్యార్థులు సహజంగా దృఢంగా ఉంటారని, ఇలాంటి పిల్లలను క్రీడల్లో తర్ఫీదు ఇచ్చినట్లైతే భవిష్యత్తులో దేశానికి ఎంతో ఉపయోగపడతారని ఆదేశించారు. పిల్లల్లో చదువు సామర్థ్యం రెండు కలిస్తే గొప్ప విజయాలు సాధిస్తారని, పిల్లలు క్రీడలతో పాటు చదువులో ముందుండాలని కోరారు. ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను భద్రాచలం ఐటీడీఏ గెలుచుకుంది. అథ్లెటిక్స్‌లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను ఉట్నూరు ఐటీడీఏ గెలుచుకుంది.

## పాల్వంచ నూతన ప్రెస్‌క్లబ్ ఏర్పాటు

పాల్వంచ, జనవరి 6 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణంలోని టీఎస్‌జెన్కో సౌజన్యంతో శ్యామల గోపాలన్ ఎడ్యుకేషన్ ట్రస్టు చైర్మన్ నల్లా సురేష్‌రెడ్డి ఆర్థిక సాయంతో నూతనంగా నిర్మించిన ప్రెస్‌క్లబ్‌ను శనివారం ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. పూజారి వేణుగోపాలాచార్యులు గృహ ప్రవేశం, వాస్తు పూజ చేశారు. త్వరలోనే రాష్ట్ర సమాచార, రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ప్రెస్‌క్లబ్ నిర్మాణ ప్రధాత నల్లా సురేష్ రెడ్డిల చేతుల మీదుగా ఓపెనింగ్ ఉంటుందని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల కొండలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్రారపు సంజీవ్ కుమార్, చంద్ర నరసింహారావు, షేక్ సుభాని, రజాక్, పంజాల వెంకట్ గౌడ్, మస్నా శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, ముత్తినేని శ్రీను, ముత్యాల శేఖర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం అభివృద్ధి కోసం ఓ బృహత్ప్రణాళిక రూపొందించాలి

**- ఎమ్మెల్యేను సన్మానించిన వర్తక వ్యాపారస్తులు**



కొత్తగూడెం, జనవరి 6 - ప్రభాతవార్త: పట్టణంలో ప్రశ్నార్థకంగా మారుతున్న స్థానిక వ్యాపారుల మనుగడ కోసం ఓ బృహత్తర ప్రణాళిక రూపొందించాలని కొత్తగూడెం పట్టణ చిరు వ్యాపారులు, వ్యాపార సంఘాలు కన్వీనర్ మొరిశెట్టి భవానీ ప్రసాద్, తాటిపల్లి శంకర్‌బాబులు అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కలిసి సన్మానించారు. కార్పోరేట్ సంస్థలు, ఆన్‌లైన్ వ్యాపారాల వల్ల కొత్తగూడెం పట్టణంలో స్థానిక వ్యాపారులు, చిరు వ్యాపారుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని అన్నారు. కొత్తగూడెం భవిష్యత్తు బాగుండాలంటే కొత్తగూడెం పట్టణ సుందరీకరణ చేపట్టడంతో పాటు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఉన్న ఖాళీ స్థలంలో వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేయాలని కోరారు. కొత్తగూడెం నుంచి హైదరాబాద్‌కు రాకపోకలు సాగించే వారి కోసం గతంలో రద్దు అయిన రైళ్లను పునరుద్ధరించి కొత్తగా మరో రెండు రైళ్లు నడిచే విధంగా చూడాలని కోరారు. సింగరేణి స్థలాల్లో ఉన్న నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇండస్ట్రీయల్ పార్క్, ఐటీ హబ్ ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆబిద్, పల్లపోతు శ్రీనివాస్, గునిపాటి ఆనంద్, మొరిశెట్టి నరసింహారావు, హన్స్‌రాజ్ జకోటియా, అనూఫ్ కండేల్వాల్, మొరిశెట్టి అనీష్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## పాల్వంచ వార్త

## నందాతండా గ్రామసభను సందర్శించిన ఎంపీపీ



చుంచుపల్లి, జనవరి 6 - ప్రభాతవార్త: మండలంలోని నందాతండా పంచాయతీలో జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభను ఎంపీపీ బదావత్ శాంతి శనివారం సందర్శించారు. ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారెంటీ పథకాల కోసం ప్రజలు చేసుకున్న ప్రతీ ధరఖాస్తును అధికారులు ఆన్‌లైన్ చేసి అర్హులందరికీ పథకాలు అందేలా చూడాలని కోరారు. తహసీల్దార్, సర్పంచ్ మాలోత్ లక్ష్మీ, ఉప సర్పంచ్, ఎంపీడీవో, గ్రామ పెద్దలు ముత్యం, కుమారస్వామి, తులసీరాం, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

## అటవీశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

జూలూరుపాడు, జనవరి 6 - ప్రభాతవార్త:



మండలంలోని నల్లబండబోడు గ్రామంలో శనివారం అటవీశాఖ ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో జూలూరుపాడు రేంజ్ అధికారి ప్రసాదరావు మాట్లాడుతూ... అడవులు తరిగిపోవడం జంతువులను వేటాడటం చెట్లను నరకడం వ్యవసాయం కోసం పోడు నరకడం, అడవిలో అగ్గిని పడి కాలిపోతే జరిగే అనర్థాలను వివరంగా ప్రజలకు తెలియజేశారు. అటవీ నేరాలకు పాల్పడితే విధించే శిక్షలను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో లక్ష్మీ నరసింహ, ఎఫ్‌బీవోలు కిషన్, జే.కిషన్, సర్పంచ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాత పాల్వంచలో అయ్యప్పస్వామి పడిపూజ

పాల్వంచ, జనవరి 6 - ప్రభాతవార్త: పాత పాల్వంచలో గుమ్మడివల్లి నర్సింహారావు సోదరులు, కుమారుడు భరత్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఆయన సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వాములు వారిని సన్మానించారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

ములకలపల్లి, జనవరి 6 ప్రభాతవార్త : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి పవన్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ములకలపల్లిలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.7200 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయని, గత మూడేళ్ల నుంచి విద్యార్థులకు వాటిని అందించకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో విద్యార్థులకు ఉచితంగా బస్‌పాస్‌ల అందించాలన్నారు. నూతన జాతీయ విద్యావిధానం రద్దుకై 12న జరిగే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బోడా అభిమిత్ర, మండల నాయకులు వెంకట్, మహేష్, ప్రభాస్, తరుణ్, షణ్ముఖ, రవి, చిన్న తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన మొర్రేడువాగు వరద బాధితులు

లక్ష్మీదేవిపల్లి, జనవరి 6 - ప్రభాతవార్త: గత 40 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ప్రశాంతినగర్, సంజయ్‌నగర్ పంచాయతీ ప్రజలు గత 15 సంవత్సరాలుగా మొర్రేడువాగు వరద నీరు ప్రవాహానికి కోతకు గురై పదుల సంఖ్యలో నివాస గృహాలు కులిపోతున్నాయి. దీంతో తీవ్రంగా నష్టపోతున్నామని, దీని విషయమై సంజయ్‌నగర్, ప్రశాంతి నగర్ ప్రాంతంలో మొర్రేడు వాగు ఒడ్డున రక్షణ గోడ నిర్మించాలని తమకు గతంలో కోరామని, మరల మీ చేతుల మీదుగా ఈ ప్రయత్నం ద్వారా ఈ వాగొడ్డు ప్రజల రక్షణ కోసం స్థిరాస్తి నివాస గృహాల రక్షణ కోసం ప్రభుత్వాన్ని ఒప్పించి మొర్రేడు వాగు ఒడ్డున రక్షణ గోడ నిర్మింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంజయ్‌నగర్, ప్రశాంతినగర్ పంచాయతీల ప్రజలు పాల్గొన్నారు.



## ఒలింపియాడ్ పరీక్షా ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

పాల్వంచ, జనవరి 6 - ప్రభాతవార్త: పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ (ఐఎన్‌టీఎస్‌వో) పరీక్షా ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనపర్చారు. 98 మంది విద్యార్థులు రెండవ లెవల్‌కు అర్హత సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. ఇంతటి ప్రతిభను కనపర్చిన విద్యార్థులను పాఠశాలలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ నాగేశ్వరరావు, ఇంచార్జి నాగరాజు, ప్రైమరీ ఇంచార్జి వర్ధిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం జయప్రకాష్, హైస్కూల్ కో ఆర్డినేటర్ వెంకట్‌లు ప్రత్యేకంగా అభినందించారు.



# పేదల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు ప్రజాపాలన గ్రామసభలు

**- పారదర్శకంగా గ్యారెంటీ పథకాలు అందిస్తాం**

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



చుంచుపల్లి, జనవరి 6 - ప్రభాతవార్త: కొత్త ప్రభుత్వం సరికొత్తగా ప్రవేశపెట్టిన గ్యారెంటీ పథకాలు పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతాయని, వారి స్థితిగతులు మారేందుకు దోహదపడతాయని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల పరిధిలోని పెనగడప పంచాయతీ ప్రజల కోసం ఏర్పాటు చేసిన గ్రామసభ, ప్రజాపాలన ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించి అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ఆయన మాట్లాడుతూ... ప్రతీ ధరఖాస్తు విలువైందని, ఎంతో ఆశతో ప్రజలు చేరసిన ధరఖాస్తులను నిర్లక్షయం చేయకుండా డేటాబేస్‌లో నమోదు చేయాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఎలాంటి వివక్షత ఉండబోదని, పథకాల పంపిణీ పారదర్శకంగా ఉంటుందని స్పష్టం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామసభలు ఉత్సాహపూరిత వాతావరణంలో జరుగుతున్నాయని, స్వీకరణ కార్యక్రమం తుదిదశకు చేరుకుందని అన్నారు. సభలను విజయవంతంగా నిర్వహించిన అధికార యంత్రాంగానికి, సహకరించిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి హనుమంతు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ఎంపీటీసీ అచ్చా నాగమణి, ఉప సర్పంచ్ కట్టా సంతోష్, స్థానికులు నీడల సుధాకర్, మన్నే వీరభద్రరావు, కట్ట ఉదయ్, వెంకన్న, రాము, శ్రీకాంత్, దాసరి సన్నీ, రాజేందర్‌లు పాల్గొన్నారు.

## ఇంటింటికి అయోధ్య అక్షితలు పంపిణీ



**అశ్వాపురం, జనవరి 06, ప్రభాతవార్త:**
శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు ద్వారా అయోధ్య నుండి వచ్చిన శ్రీ సీతారామచంద్రస్వామి అక్షితలను శనివారం బీజీకొత్తూరు మొండికుంట మల్లెలమడుగు గ్రామాలలో భక్తులు ఇంటింటికి పంపిణీ చేశారు. ముందుగా బీజీకొత్తూరులోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలోవున్న అక్షితలను మేళతాళాలతో ఊరేగింపుగా మొండికుంటకు తీసుకొచ్చాక గ్రామదేవతలకు పూజలు నిర్వహించి రామనామ స్మరణతో ఇంటింటికి అందజేశారు. ఈ నెల 22న అయోధ్యలో మధ్యాహ్నం 12.30గంటలకు జరిగే శ్రీ బలరాముని విగ్రహ ప్రతిష్ఠ అనంతరం శిరస్సుపై వుంచుకొని స్వామివారి ఆశీస్సులు పొందాలని అదేరోజు సాయంత్రం ఇంటిముందు ఐదు దీపాలను వెలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు మహిళలు యువకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## న్యాయచైతన్య సదస్సు




**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 6 :**
మణుగూరు మండలం తిర్లాపురం గ్రామంలో మండల న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. మణుగూరు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు మెజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాయం కామరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేదరమెట్ల శ్రీనివాస్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అంకం సర్వేశ్వర్‌రావు, ప్రవళిక, చంద్ర రవి, శైలజా, భాస్కర్, పద్మావతి, మురారి, బుచ్చిబాబు పాల్గొన్నారు.

## న్యూఇయర్ క్యాలెండర్ పంపిణీ



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 6 :**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 నందు 2024 క్యాలెండర్ ప్రాజెక్టు ఆఫీసర్ లక్ష్మీపతిగౌడ్ శనివారం ఆవిష్కరించి కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గని అధికారులు డి.రాంబాబు, కె.సురేష్, లింగబాబు, మదార్‌సాహెబ్, శంకర్, బాంగ్య, కృష్ణమూర్తి, రాందాసు, సుధాకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్‌లకై ధరఖాస్తుల ఆహ్వానం

**మహబూబాబాద్, జనవరి 6, ప్రభాతవార్త**
తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి కింద అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా జిల్లాలో దుకాణాలు, వాణిజ్య సంస్థలు, కర్మా గారాలలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలు 2022-23విద్యా సంవత్సరంలో వివిధ కోర్సులలో ఉత్తీర్ణులైన వారికి స్కాలర్‌షిప్ మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా సహాయక కార్మిక కమిషనర్ పి.జగదీష్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 10వ తరగతి, ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, మెడిసిన్, లా తదితర కోర్సులలో ఉత్తీర్ణత సాధించిన వారు మార్కుల ఆధారంగా వెయ్యి, రెండు వేల వరకు స్కాలర్‌షిప్ మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మణుగూరులో 19,337 ధరఖాస్తులు

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 6 :**
మణుగూరు మండలంలో ప్రజాపాలన కార్యక్రమం శనివారం ప్రశాంతంగా ముగిసింది. మణుగూరు మండలం, మున్సిపాలిటీతో కలిసి మొత్తం 19,337 ధరఖాస్తులు స్వీకరించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాల కోసం ప్రజల నుండి మణుగూరు మండలంలో ప్రజల నుండి ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ముగియడంతో మణుగూరు మండలంతోపాటు మణుగూరు మున్సిపాలిటీలో ప్రజల నుండి అధికారులు ధరఖాస్తులు తీసుకున్నారు. మండలంలో 14 గ్రామపంచాయతీల్లోని 12,430 ఇండ్లకు గాను ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజలు 11,235 ధరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో కె.చంద్రమౌళి తెలిపారు. మణుగూరు మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో 7,264 ఇండ్లకు గాను ఆరు గ్యారంటీ పథకాలకు 8,102 ధరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు తెలిపారు. మండలంలో గత నెల 28 నుండి ఈ నెల 6 వరకు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వ అధికారులు ప్రశాంతంగా నిర్వహించి ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులు స్వీకరించారు. మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు పర్యవేక్షణలో సీఐ రమాకాంత్



ఆధ్వర్యంలో ఎస్సైలు శ్రీను, రాజేష్‌లు ప్రజాపాలన గ్రామసభల వద్ద ఎలాంటి రద్దీ లేకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేకంగా బందోబస్తు నిర్వహించారు. ప్రజాపాలన సభలో ధరఖాస్తులు అందజేసేందుకు వచ్చిన ప్రజలకు మండల, మున్సిపాలిటీ అధికారులు అవసరమైన సౌకర్యాలు కల్పించారు.

## ప్రభుత్వం విధాన ప్రకటించే వరకు గొర్రెల డిడి డబ్బులు వెనక్కి తీసుకోవద్దు

**జిఎంపిఎస్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కాసాని ఐలయ్య పిలుపు**



**పెనుబల్లి, జనవరి 6, ప్రభాతవార్త :**
గొర్రెల పంపిణీ పథకంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకటించిన ప్రకారం రూ. 2 లక్షలు వెంటనే నగదు బదిలీ చేయాలని గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్) రాష్ట్ర గౌరవాధ్యక్షులు కాసాని ఐలయ్య విజ్ఞప్తి చేశారు. పెనుబల్లి ఫంక్షన్ హాల్లో జిఎంపిఎస్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఐలయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 80 వేల మంది యాదవ, కురుమలు డిడి డబ్బులు చెల్లించారని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో 11 వేల మంది 50 కోట్ల రూపాయలు డిడిలు కట్టి 18 నెలలు అవుతుందన్నారు. గత ప్రభుత్వం నగదు బదిలీ చేస్తానని మోసం చేసిందన్నారు. ఫలితంగా ఎన్నికల్లో బీఆర్ఎస్‌కి యాదవ, కురుమలు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. కాంగ్రెస్ తక్షణమే హామీను అమలుచేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నుంచి విధి విధానాలు ప్రకటించే వరకు డిడి డబ్బులు వెనక్కి తీసుకువద్దని కోరారు. త్వరలో సంఘం ముఖ్యమంత్రిని కలిసి ఈ సమస్యపై వివరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు చింతలచెర్వు కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి తుశాకుల లింగయ్య, రాష్ట్ర కమిటి సభ్యులు మామిళ్ళ వెంకటేశ్వర్‌రావు, నాయకులు గాయం తిరుపతిరావు, భట్టు నర్సింహారావు, మామిళ్ళ సోమయ్య, తోట కృష్ణ, పాశం తిరుపతిరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వార్త పత్రిక ప్రజల సారధి

**తహసీల్దార్ పూర్ణచంద్**

**బోనకల్, జనవరి 06, ప్రభాతవార్త**
ప్రజా సమస్యల పరిష్కారం కోసం వార్త పత్రిక ప్రజల రథ సారధిగా పనిచేస్తుందని బోనకల్ తహసీల్దార్ ఏ.పున్నం చందర్ అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో 2024 నూతన సంవత్సర వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్త పత్రికల్లో ఎన్నో ప్రత్యేక కథనాలు ప్రజా సమస్యలపై ఎన్నో సమస్యలు అధికారుల దృష్టికి వచ్చాయన్నారు. పత్రికా రంగంలో వార్త పత్రిక తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్



రెడ్డి, ఆర్ఐ లక్ష్మణ్ నాయక్, సీనియర్ అసిస్టెంట్, బోనకల్ పంచాయతీ కార్యదర్శి దామాల కిరణ్, రెవెన్యూసిబ్బంది, స్థానిక సిబ్బంది తమ్మారపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**దమ్మపేట, జనవరి 6 ప్రభాతవార్త:**
ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని పూసుకుంట గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామ సభలో ఎమ్మెల్యే జారె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించి పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆ ప్రాంత మహిళలతో మాట్లాడి విషయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పించిన ఆరుగ్యారెంటీల పథకాలకు సంబంధించి దరఖాస్తులు ప్రభుత్వం ద్వారానే ఉచితంగా అందజేయడంతో పాటు హెల్ప్‌డెస్క్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మారుమూల ప్రాంతాల వారందరికి అర్హులను గుర్తించి పథకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ముందుగా ఆయన గొర్రెగుట్ట గ్రామంలో లక్ష్మీనర్సింహస్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, తహశీల్దార్ మోజాహుద్దీన్, ఎంపిడిఒ నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**2370 దరఖాస్తులు స్వీకరణ:**
గురువారం మండలంలో మూడు పంచాయతీల్లో జరిగిన గ్రామ సభల ద్వారా 2370 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ముష్టిబండలో 850 కుటుంబాలకు 982 దరఖాస్తులు, నాగుపల్లిలో 1031 కుటుంబాలకు 895 దరఖాస్తులు, అంకంపాలెంలో 506 కుటుంబాలకు 493 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కాగా ఇప్పటి వరకు 15721 కుటుంబాలకు గాను 15360 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించడం జరిగిందని అన్నారు.





## బ్రహ్మంగారి గుడి ఆధ్వర్యంలో అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
ఈనెల 22న అయోధ్యలో శ్రీరామ చంద్రుని ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని రామ జన్మభూమి ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య నుండి వచ్చిన శ్రీరామచంద్రుల వారి అక్షింతలను ఖమ్మం నగరం బోనకల్ రోడ్డులోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం ఆధ్వర్యంలో శనివారం ఆ ప్రాంతంలో ఇంటింటికి తిరిగి అక్షింతలను అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు నర్సింగోజు సతీష్ ఆచారి తొలుత అభయాంజనేయ స్వామి ముందు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ నేలకొండ వీరాచారి ఆధ్వర్యంలో భక్తులు భజనలు చేస్తూ, గీతాలు ఆలపిస్తూ, కోలాట నృత్యాల నడుమ రాముల వారి సంకీర్తనలు పాడుతూ ఇంటింటికి తిరిగి అక్షింతలు అందజేశారు. ఈ అక్షింతలకు తోడు మరికొన్ని అక్షింతలు కలిపి శ్రీరామచంద్రులు వారి ప్రతిష్ట రోజైనా ఈనెల 22న ఇంటిలో ఐదు దీపాలు వెలిగించి అక్షింతలతో ప్రత్యేక పూజలు నిర్వహించాలని ఆలయ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.




## హార్వెస్ట్ విద్యా సంస్థల ప్రిన్సిపాల్‌కి మాతృ వియోగం

ఖమ్మం విద్యావిభాగం,జనవరి 6, ప్రభాతవార్త :
ప్రముఖ విద్యాసంస్థ హార్వెస్ట్ ప్రిన్సిపాల్ ఆర్ పార్వతిరెడ్డికి మాతృ వియోగం కలిగింది. ఆమె మాతృమూర్తి రామ సహాయం సునీత దేవి తమ స్వగృహంతో వయోభారంతో కన్ను మూసారని, హార్వెస్ట్ గ్రూప్ విద్యా సంస్థల యాజమాన్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మృతురాలి నేత్రాలను దానం చేశారని తెలిపారు. సునీతదేవి మృతి పట్ల ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, కుటుంబ సభ్యులు వారి పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. హార్వెస్ట్ గ్రూప్ విద్యా సంస్థల కరస్పాడెంట్ రవి మారుత్, విద్యా సంస్థల సిబ్బంది, తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పార్టీలకతీతంగా ప్రజల సంక్షేమం కోసం పని చేస్తా..

### -రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవు
### -భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

*రేగొండ, జనవరి 6, ప్రభాతవార్త*



రాజకీయ పార్టీలకతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం రేగొండ మండలం కనిపర్తి, నాగుర్లపల్లి, గోరికొత్తపల్లి మండలం దామా రంచపల్లి గ్రామాల్లో జరుగుతున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు హాజరై దరఖాస్తులను స్వీక రించారు. కనిపర్తి గ్రామంలోని సాయిబాబా మందినంలో ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే 6గ్యారంటీల్లో రెండు గ్యారంటీలను అమలుపరిచి కాంగ్రెస్ పార్టీకి పేద ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏమిటో నిరూపించి ందన్నారు. పేద ప్రజలకు వైద్యభారం కాకూడదన్న ఉద్దేశ్యంతో మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీని ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి రూ.10లక్షల వరకు పెంచారని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయా ణాన్ని కల్పించారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చమని తెలిపారు. భూపాల పల్లి ప్రజలు నమ్మకంతో భారీ మోజార్టీతో గెలి పించారని, మీరిచ్చిన నమ్మకాన్ని వమ్ము చేయ మని నమ్మకంతో పని చేస్తానని అన్నారు. ప్రజలు ఎలాంటి అవసరం ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. రైతులను మోసం చేసే ఎవరికైనా క్షమించేది లేదన్నారు. ప్రజలు ఇచ్చిన దరఖా స్తులను పరి శీలించి అర్హులను గుర్తించి వెంటనే 6గ్యా రంటీలను అమలు చేస్తామ న్నారు. రేషన్ కార్డు లేని వారందరికీ రేషన్ కార్డులు అంది స్తామ న్నారు. కార్యక్రమంలో రేగొండ ప్రత్యేకాధి కారి సామ్యూల్, తాసీల్దార్‌లు సత్య నారాయణ స్వామి, రవి కుమార్, ఎంపిడిఓ సురేందర్ గౌడ్, ఎంపిపి పున్నం లక్ష్మీ, సర్పంచ్‌లు బూడిద సుధాకర్, కుంట తిరుపతిరెడ్డి, జూపాక పీలా నీలంబరం, ఎంపిటీసీలు బొట్ల కవిత-సామ్రాట్, సీనీయర్ నాయకులు గుటోజు కిష్టయ్య, పుల్లూరి బాబురావు, పట్టెం శంకర్, నాయకులు యల్లా హంసరెడ్డి, వల్లకొండ శ్రీనివాస్ రెడ్డి, ఓం శంకర్, మోరే రాజిరెడ్డి, గుండె ప్రసాద్, శ్రీపతి మల్లయ్య, తోట ఈదయ్య, సురేందర్ రావు, మునిగల స్వామి, సాదు సుదర్శన్, పిఏసిఎస్ డైరెక్టర్ బొట్ల మధుసూదన్, సూర వేణు, సూర సుధాకర్, బండారి దేవేందర్, బోయిని వినోద్, ముకల భిక్షపతి, నాంసాని రాంబాబు, క్యాతం సదయ్య, కొలెపాక సాంభయ్య, లీగల్‌సెల్ సీనీయర్ నాయకులు బొట్ల తామస్, గండి తిరుపతి గౌడ్, రమేష్, రాజు, రవీందర్, రవి కుమార్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ప్రజాపాలన ధరఖాస్తులు స్వీకరణ

### శనివారానికి 13,248 ధరఖాస్తుల స్వీకరణ
### వివరాలు వెల్లడించిన ప్రత్యేక అధికారి నాగలక్ష్మి

భద్రాచలం, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామసభలు భద్రాచలం పట్టణంలో శనివారం 8వ రోజుకు చేరుకున్నాయి. 8వ రోజు వరకు 13 వార్డులకు గాను 13,248 ధరఖాస్తులు స్వీకరించడం జరిగిందని భద్రాచలం ప్రత్యేక అదికారి నాగలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. శనివారం ఒక్క రోజు 2434 ధరఖాస్తులు స్వీకరించడం జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. సమ్మక్క సారక్క గద్దె స్థలంలో పంచాయతీ కార్యదర్శి సీ.హెచ్.శ్రీనివాసరావు,డిప్యూటీ తహసిల్దార్ మహిదర్‌లు రిక్షా కాలనీ, వైఎస్సార్ కాలనీ, ఏఎస్ఆర్ కాలనీ,గోల్డ్ స్మిత్ కాలనీ ప్రజల ధరఖాస్తులు స్వీకరించగా, రాజుపేట సెంటర్ వాటర్ ట్యాంకు వద్ద అగ్రికల్చర్ ఆఫీసర్ అనిల్‌కుమార్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ నరసింహారావులు లంబాడీ కాలనీ, జగదీష్ కాలనీ, రాజుపేటలోని ప్రజల వద్ద నుండి ధరఖాస్తులను స్వీకరించినట్లు తెలియజేశారు. అదేవిధంగా సమ్మక్క సారక్క ఫంక్షన్ హాల్ వద్ద ఇరిగేషన్ ఏఈ డీ.వెంకటేష్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ బిక్కులాల్‌లు ఎమ్మెల్యే కాలనీ, ఎంపీ కాలనీ గాంధీనగర్ కాలనీ, రాజుపేటలోని ప్రజల వద్ద ధరఖాస్తులు స్వీకరించినట్లు వివరించారు.

## ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించిన డిపిఓ



బూర్గంపహాడ్ ప్రభాతవార్త:
ప్రజాపాలన ఆన్లైన్ దరఖాస్తుల ప్రక్రియ శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం నందు ప్రారంభించారు. ఈ ఆన్లైన్ ప్రక్రియను జిల్లా పంచాయతీ అధికారి లక్కినేని లక్ష్మీ రమాకాంత్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. దరఖాస్తుల ఆన్‌లైన్ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని వారు సూచించారు. ఎంపీఓ సునీల్ శర్మ, కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పచ్చని కాపురంలో చిచ్చు



### భార్యని కడతేర్చిన భర్త
### వివాహేతర సంబంధానికి బలి
### పట్టపగలు గొడ్డలితో దారుణ హత్య
### స్టేషన్‌లో లొంగిపోయిన నిందితుడు వీరన్న





రఘునాథపాలెం, ప్రభాతవార్త :
పచ్చని కాపురంలో చిచ్చు పెట్టింది వివాహేతర సంబంధానికి మహిళ బలి అయ్యింది. తాళి కట్టిన భర్తే కాలయముడైయ్యాడు కుటుంబకలహాల నేపథ్యంలో భార్యను కడతేర్చిన భర్త ఉదంతం ఇది. ప్రేమించి పెళ్లాడిన భర్తే ఆమెను పట్టపగలు గొడ్డలితో దారుణంగా హత్యచేసిన సంఘటన వివరాలు ఇలా వున్నాయి. రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ పరిదిలోని శివాయి గూడెం గ్రామంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. వివాహేతర సంబంధం నెరుపుతున్న భర్తను ప్రశ్నించిన భార్యను అతి కిరాతంగా నరికి చంపాడు శివాయి గూడెం గ్రామానికి చెందిన టిప్పర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న మూడ్ వీరన్న పదేళ్ళ క్రితం పాల్వంచ మండలం పూసుపల్లి గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి (26)ని ప్రేమించి పెళ్లిచేసుకున్నాడు బంధువుల అమ్మాయి కావడం వల్ల ఇరువురి కుటుంబాల పెద్దల సమక్షంలో ఒప్పించి ఇద్దరి వివాహం జరిపించారు. వీరికి ముగ్గురు పిల్లలు జన్మించారు. గత కొంతకాలంగా భర్త వీరన్న అదే గ్రామానికి చెందిన మరో మహిళతో వివాహేతర సంబంధంఏర్పడింది. మూడు నెలల క్రితం సదరు మహిళను తీసుకొని వెళ్ళిపోయాడు కొద్దిరోజుల తరువాత తిరిగి ఇంటికి చేరుకున్న వీరన్నను పంచాయితీ నిర్వహించి మందలించడంతో తన తప్పును ఒప్పుకున్నాడు పెద్దల సమక్షంలో నమ్మబలికి భార్యతోనే ఉంటానని కాపురానికి తెచ్చుకున్నాడు మరలా కొద్దిరోజుల తరువాత వీరన్న ప్రవర్తన షరా మామూలైంది. పైగా భార్యని అనుమానిస్తూ వివాహేతర యువతిని ఇంటికి తెచ్చుకున్నాడు భార్య ఫోన్ మాట్లాడితే తరచు అనుమానిస్తూ వేదింపులకు గురిచేస్తున్నాడు దీంతో భార్యాభర్తల మధ్య జరిగిని వివాదంలో ఒంటరిగా ఉన్న భార్య ఆదిలక్ష్మిని గొడ్డలి తీసుకొని నరికి చంపాడు. గొడ్డలి వేటుకు గురైన ఆమె రక్తపుమడుగులో కొట్టుమిట్టాడుతూ అక్కడికక్కడే చనిపోయింది. నిందితుడు వీరన్న తానే ఈ హత్య చేసానని పోలీస్ స్టేషన్ లో లొంగిపోయాడు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని ఎసీపీ హరికృష్ణ, సీఐ శ్రీధర్ చేరుకొని హత్యాఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతురాలి బందువుల పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కరకగూడెం,ప్రభాతవార్త:



కరకగూడెం గ్రామపంచాయితీ కార్యాలయంలో పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు శనివారం 22 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కే చంద్రశేఖర్ అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రజాపాలన గ్రామసభలు

అశ్వాపురం,జనవరి06,ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారంటీల అమలు చేసేందుకు డిసెంబర్ 28నుండి ఈ నెల 6వరకు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలు శనివారంతో ముగిశాయి.గతంలో దరఖాస్తు చేయనివారు చివరిరోజు ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శులకు తమ దరఖాస్తులను అందజేశారు.శనివారం కళ్యాణపురం మిట్టగూడెం సీతారామపురం వెంకటాపురం పంచాయతీలలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు.కళ్యాణపురం సీతారామపురం టీమ్ లీడర్గా ఎంపీడీఓ వరప్రసాద్ మిట్టగూడెం టీమ్ లీడర్గా ఎంపీఓ శ్రీనివాస్ వెంకటాపురం టీమ్ లీడర్గా తహశీల్దార్ స్వర్ణలత బాధ్యతలు నిర్వర్తించారు. మండలంలోని 24పంచాయతీల నుండి దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీఓ వరప్రసాద్ తెలిపారు.

## పాదయాత్రచేస్తున్న అభిమానులకు ఘనసన్మానం

అశ్వాపురం,జనవరి06,ప్రభాతవార్త

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని పినపాక ఎమ్మెల్యేగా పాయం వెంకటేశ్వర్లు గెలిస్తే మణుగూరు నుండి తిరుమలకు కాలినడకన వస్తామని మొక్కుకున్న కాంగ్రెస్ అభిమానులు జానపాటి వేణు చీమల రమేష్ శనివారం సాయంత్రం మొండికుంటకు చేరుకోవడంతో మొండికుంట మల్లెలమడుగు ఎంపీటీసీలు కమటం నరేష్ బేతం రామకృష్ణ ఆధ్వర్యంలో వారికి కాంగ్రెస్ నాయకులు ఘనస్వాగతం పలికారు.వారిని అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందాల వెంకటరెడ్డి గుత్తికొండ పాములు వీరమాచినేని రాజశేఖర్ కొండాబత్తుల ఉపేందర్ కోట భిక్షంరెడ్డి తుక్కాని మల్లారెడ్డి బచ్చు రమణ మచ్చా నర్సింహారావు కొప్పుల శ్రీనివాసరెడ్డి సుతారపు రంగయ్య గొడుగు వెంకన్న తోట సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## గుగులోత్ జయరాం స్మారక వాలీబాల్ పోటీలు

అశ్వాపురం,జనవరి06,ప్రభాతవార్త.

మండలపరిధిలోని తురుములగూడెం పంచాయతీలో ఈ నెల 12నుండి 14వరకు గుగులోత్ జయరాం స్మారక మండల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు క్రీడల నిర్వహణ గ్రామకమిటి సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశ్వాపురం మండలానికి చెందిన క్రీడాకారులు మాత్రమే పోటీలలో పాల్గొనాలని క్రీడాకారులు ఆధార్ కార్డులతో హాజరు కావాలని పోటీలు ఫ్లడ్ లైట్ల వెలుతురులో నిర్వహిస్తామని మొదటి బహుమతి 15116రూపాయలు రెండవ బహుమతి 12016రూపాయలు మూడవ బహుమతి 10016రూపాయలు నాలుగవ బహుమతి 5016రూపాయలు అందజేయనున్నట్లు క్రీడాకారులకు భోజనవసతి కల్పించినట్లు తెలిపారు.పోటీలలో పాల్గొనే క్రీడాకారులు రాకేష్ నాయక్ 7674022712,9491109290నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## పినపాక ఎమ్మెల్యే పాయం ప్రత్యేక ప్రార్థనలు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 6 :




మణుగూరు మండలం పీవీ కాలనీ హోలీ ఫ్యామిలీ స్కూల్ ఆవరణలోని తిరుకుటుంబ దేవాలయ వార్షికోత్సవం కార్యక్రమంలో శుక్రవారం రాత్రి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు రక్షణ కల్పించాలి

### -మణుగూరులో ఎస్‌డబ్ల్యూఎఫ్ నిరసన

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 6 :



డ్రైవర్లకు రక్షణ కల్పించాలని, నూతన చట్టంలోని సెక్షన్ 104(2)ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మణుగూరు ఆర్టీసీ డిపో వద్ద ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో శనివారం నిరసన ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి చట్టంలో మార్పులు చేయకపోతే దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు. తొలుత నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కేవీ రామారావు, ఉపేందర్, సుధాకర్, సలీమ్, కుమార్, సిద్దులు, టీవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ హెల్త్ క్యాంపు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 6 :

మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో షుగర్, బీపీ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి బీపి, షుగర్ అధికంగా ఉన్న వారిని వెంటనే మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రతి వారం శని, ఆదివారాల్లో షుగర్, బీపి పరీక్షలు నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు పూర్ణచందర్‌రావు తెలిపారు. మీరా హుస్సేన్, అడబాల నాగేశ్వరరావు, గాజుల రమేష్‌కుమార్, డాక్టర్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## మణుగూరు నుండి తిరుపతి

### -మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాదయాత్ర

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 6 :



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలవాలని, ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని తిరుపతి శ్రీవెంకటేశ్వరస్వామి మొక్కు నేపథ్యంలో మణుగూరు పట్టణానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ జానపాటి వేణుతోపాటు కాంగ్రెస్ కార్యకర్త చీమల రమేష్ శనివారం పాదయాత్ర కార్యక్రమం ప్రారంభించారు. మణుగూరు నుండి మొక్కు తీర్చుకునేందుకు కాంగ్రెస్ కార్యకర్త జానపాటి వేణు, చీమల రమేష్ తిరుపతికి పాదయాత్ర ద్వారా వెళ్తుండటంతో పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు జెండా ఊపి పాదయాత్ర ప్రారంభించారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జానపాటి వేణు, మరో కార్యకర్త చీమల రమేష్ ఇద్దరు కలిసి పాదయాత్ర ద్వారా తిరుపతికి చేరుకుని శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటా

### చివరి లబ్ధిదారుడికి చేరే వరకు పథకాలు అందిస్తాం

### ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా భవన్

### దళారులను నమ్మవద్దు, నేరుగా సంప్రదించండి

### పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

పినపాక, జనవరి 06, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న ఆరు గ్యారంటీలను అర్హులైన లబ్దిదారులకు పారదర్శకంగా అందజేస్తామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలో శనివారం విస్తృతంగా పర్యటించారు. ప్రజా పాలన జరుగుతున్న పాండురంగాపురం, ఎల్చిరెడ్డిపల్లి గ్రామసభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనకు ప్రజల నుంచి విశేషమైన స్పందన లభిస్తోందన్నారు. పదేండ్ల టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో పేదలకు ఒరిగిందేమి లేదన్నారు. ఆరు గ్యారంటీలను రాష్ట్ర వ్యాప్తంగా చివరి లబ్దిదారునికి చేరేంత వరకు పారదర్శకంగా అందిస్తామని అన్నారు. సంక్షేమ పథకాల కోసం దళారీ వ్యవస్థను ఎవరూ నమ్ముకోవద్దని సమస్య ఉన్న వారు ప్రజా భవన్‌లో తనని నేరుగా సంప్రదించావాలని కోరారు. పినపాకలో ఎప్పుడు లేని భారీ మెజార్టీతో తనను గెలిపించినందుకు గాను నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వ పాలనలో పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన లబ్దిదారులకు ఖచ్చితంగా సంక్షేమ పథకాలు అందజేయడానికి కృషి చేస్తామన్నారు.

**విద్యార్థులను సన్మానించిన పాయం**

పాండురంగాపురం లో జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థులు బుక్ఆఫ్ రికార్డు నెలకొల్పినందుకు గాను ఎమ్మెల్యే పాయం వారిని, ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. భవిష్యత్‌లో మరింత ప్రతిభ కనబరిచి ఉన్నత విద్యతో రాణించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కంది సుబ్బారెడ్డి, ఎంపిటిసి హరీష్, సర్పంచ్‌లు తోలెం కళ్యాణి, నూపా నాగభూసనం, ఈసం భవతి, గొగ్గల నాగేశ్వరరావు, ఉప సర్పంచులు కస్తూరి లింగయ్య, నిట్ట వెంకటేశ్వర్లు, అగ్రి కల్చర్ ఏడిఏ తాతారావు, తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్, ఎంపిఓ వెంకటేశ్వరరావు, ఏఈ విజయకృష్ణ, కాంగ్రెస్ అధ్యక్షుడు గొడిశాల రామనాథం, గంగిరెడ్డి వెంకటరెడ్డి, గట్ల శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వర్, నవాతి శ్రీను, రాజేష్, రాము, పరిమి వెంకటేశ్వరరావు, భిక్షపతి, పాయం హన్మంతు, మధుసూదన్ రెడ్డి, గంగ్రాతి ప్రవీణ్ కుమార్, ఉడుముల రవీందర్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో పేదలందరికి న్యాయం : ఎమ్మెల్యే కోరం

**ఇల్లందు,రూరల్,జనవరి, ప్రభాతవార్త6:**

ప్రజలు నమ్మి ఎన్నుకున్న ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.శనివరాంమండంలోని ఒడ్డుగూడెం పంచాయతీలో నిర్వహించిన ప్రజాపాలన కార్యాక్రమంలో అయన పాల్గొన్ని మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేదవాడికి రాష్ట్ర ప్రభుత్వం అందజేసే ఆరు గ్యారంటీల అందేలా అధికారులు కృషి చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఆరు గ్యారంటీల పథకాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగ చేపట్టిని ప్రజాపాలన కార్యక్రమం ద్వార పేద ప్రజలకు ఆందించే ఆరు



గ్యారంటీల పథకాలు అమలు చేసే దిశగ ప్రభుత్వం చోరవ చూపటం అభినందనీయవ ంన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సోనియాగాంధీ రూపొందించిన ఆరు గ్యారేంటల సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ప్రజాపాలన కార్యక్రమంచేపట్టినట్లు తెలిపారు.ప్రజలకు ఉచితంగ దరఖాస్తులు అందజేసి వారి వద్ద నుంచి తిరిగి తీసుకోవటం జరుగుతుందన్నారు.పథకాల అమలు విషయంలో దళారులను నమ్మ వద్దని,ఇలాంటి వారు ఉంటే వారిపైకఠిన చర్యలు తప్పవన్నారు.ఇప్పటికే ఆరు గ్యారంటీల్లో ఒకటైన మహిలలకు ఉచిత బస్ ప్రయాణం,ఆరోగ్య శ్రీ పథకం పరిధిని రూ.10లక్షలకు పెంచటంజరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు,చాట్ల భాగ్యమ్మ, చ ం క ్ క వ ్మ , ఎ ం పీ టీ సీ రా వు , తా టి భిక్షం,రంజీత్,ఎంపీడీఓ బాలరాజు,పంచాయతీ కార్యాదర్శి ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కొత్త కోర్టు భవన నిర్మాణానికి త్వరలో నిధులు మంజూరి చేయిస్తాం

## జిల్లా జడ్జీ వసంత్ పాటిల్

**ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రభాతవార్త6:**

ఇల్లందు కోర్టును జిల్లా జడ్జీ వసంత్ పాటీల్ శనివారం సందర్శించారు.ఈ సందర్భంగ ఇల్లందు కోర్టుకు వచ్చిన అయనకు స్థానిక ఇల్లందు కోర్టుజడ్జి దేవరపల్లి కీర్తిచంద్రికా రెడ్డి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.అనంతరం పోలీసు గౌరవ వదందనం స్వీకరించిన అయన కోర్టులోని రికార్డులను ,ఫైల్స్‌ను తనిఖీ చేసారు.ఈ సందర్భంగ కోర్టుకు అవసరమైన ఫర్నీచర్,నూతన కోర్డు నిర్మాణం ఇతర అవసరాలు,సౌకర్యల గురిచిం ఇల్లందు బార్‌ఆసోసియోషన్ అధ్యక్షుడు సత్యప్రకాష్ జిల్లా జడ్జికి విన్నవించారు.ఈ మేరకు స్పందించిన జిల్లా జడ్జీ వసంత్ పాటీల్ మాట్లాడుతూ,నూతన కోర్డు భవనానికి అవసరమైన నిధులను మంజూరి



అగువ విధంగ కృషి చేస్తాన్నరు.అదే విధంగతగిన సిబ్బంది,అవసరమైన ఫర్నీచర్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.ఇదిఇలా ఉండగ నూతనం సంవత్సరంలో మొదటి సారి ఇల్లందు కోర్టుకు వచ్చిన జిల్లా జడ్జీని ఇల్లందు జడ్జిని ప్రూలవూ, వృష్పగూచ్చం, శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగ వారికి నూతన సంవవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అదే విధంగ



ఇల్లందు బార్ ఆసోసియోషన్ అధ్యక్షుడు,కమిటీ అధ్యర్యంలో జిల్లా జడ్జీని సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు ఏఓ అనిత వాణి,జిల్లా కోర్టు సిబ్బంది,ఇల్లందు బార్ ఆసోసియోషన్ ఉపాధ్యాక్షుడు భూక్య రవినాయక్,జాయింట్ సెక్రటరీ కీర్తి కార్తీకన, కోశాధికారి ఉమామహేశ్వరరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# చివరి రోజు కొనసాగిన ప్రజాపాలన

**మహబూబాబాద్,జనవరి6,ప్రభాతవార్త**

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో చివరి రోజు ప్రజాపాలనలో భాగంగా అభయహస్తం ధరఖాస్తుల స్వీకరణ విజయవంతంగా కొనసాగింది. పట్టణంలోని 24వ వార్డు ఇందిరాకాలనీలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు పద్మం ప్రవీణ్‌కుమార్ ధరఖాస్తును అందజేశారు. చివరి రోజు వార్డులో 843



ధరఖాస్తులు స్వీకరించగా సాధారణ కౌంటర్ నందు 217 ధరకాస్తులు స్వీకరించినట్లు నోడల్ అధికారి కె.సమ్మయ్య శనివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సూపరింటెండెంట్ మురళి భరత్, మున్సిపల్ వర్క్ఇన్‌స్పెక్టర్ కుమారస్వామి, అంగన్వాడీ టీచర్లు స్నేహబిందు, ఎండి మహమ్మద, రమాదేవి, ఆర్‌పి మంగ, అంగన్వాడి హెల్పర్ గజ్జల ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా శ్రీరామ్

**మహబూబాబాద్,జనవరి6,ప్రభాతవార్త**

ఇంటింటా జైశ్రీరామ్ ఊరువాడా శ్రీరామనామ స్మరణతో మారుమోగుతుందని దళిత హిందు పరిషత్ కార్యనిర్వహక్ జి.చిట్టిబాబు అన్నారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని హన్మంతునిగడ్డ, గుమ్మునూరు, రామచంద్రాపురంలో డిహెచ్‌పి జాగరణ యాత్రలోభాగంగా ఇంటింటికి తిరిగి జైశ్రీరామ్ పెయింటింగ్ వేయించి జైశ్రీరామ్ నగరసంకీర్తన



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 500సంవత్సరాల అయోధ్య శ్రీరామమందిర నిర్మాణ కల త్వరలో నెరవేరబోతున్న వేళ విశ్వమంతా శ్రీరాముడి స్మరణతో హోరెత్తుతోందన్నారు. ఈ నెల 22న అయోధ్యలో ప్రత్యేక పూజల అనంతరం జరిగే దివ్యభవ్యమైన రామమందిర విగ్రహా ప్రతిష్టాపనకు విహెచ్‌పి భజరంగ్ దళ్ దార్మిక సంస్థల నేతృత్వంలో ప్రతి ఇంటికి రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అక్షింతలు హిందువులందరికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పి సత్సంగ్ అధ్యక్షురాలు లింగంపెల్లి సుగుణ, డిహెచ్‌పి జిల్లా అధ్యక్షురాలు ఇరుకుల్ల లక్ష్మి, పుచ్చకాయల రాజమ్మ, సుదర్శన్, భారతమ్మ, సాయిలక్క, ఉదయమ్మ, రామచంద్రు, ఉపేంద్ర, సరిత, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావిలో దూకి యువతి ఆత్మహత్య

**మరిపెడ,జనవరి6,ప్రభాతవార్త**

ప్రేమించిన యువకుడు పెళ్లికి నిరాకరించాడన్న నేపంతో మనస్థాపం చెంది యువతి వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన మండలంలోని మూలమగ్రితండాలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన ప్రకారం మూలమగ్రితండాకు చెందిన బానోతు శ్రీను కుమార్తె బానోతు చామంతి(21) వాల్యతండాకు చెందిన తేజావత్ వాసు గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. గతంలో వీరి ఇరువురి మధ్య గొడవలు రాగా చామంతి పురుగుల మందు సేవించగా పెద్దమనషుల సమక్షంలో కొంత నష్టపరిహారం చెల్లించారు. ఈ క్రమంలోనే తిరిగి వారిద్దరు ఫోన్‌లో మాట్లాడుకోవడం జరిగింది. చామంతి వాసును పెళ్లి చేసుకోవాలని నిలదీయగా వాసు పెళ్లికి నిరాకరించడంతో మనస్థాపానికి గురైన చామంతి వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు మరిపెడ ఎస్సై షేక్ తాహెర్‌బాబా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.







## సింగరేణి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రభాతవార్త6:**

సింగరేణి సంస్థ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండరును ఇల్లందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ శనివారం జీఎం కార్యాలయం ప్రాంగణంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ,నూతనం సంవత్సరంలో ప్రతి కార్మికుడికి ఈ క్యాలెండరును అందజేస్తామన్నారు.రక్షణతో కూడినబొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలని కార్మికులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం మల్లారపు మల్లయ్య,ఏరియా ఇంజనీర్ నర్సింహరాజు,డీజీఎంపర్సనల్ జీవి మోహన్‌రావు,బాలజీనాయుడు,రవికుమార్,అంజిరెడ్డి,మధుబాబు,సాయిస ్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు మున్సిపాల్టీకి ఓడీఎఫ్ డబుల్ ప్లస్ గుర్తింపు



**ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రభాతవార్త6:**

రెండు రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మున్సిపాల్టీల అభివృద్ధి సూచికంలో ఇల్లందు మున్సిపాల్టీకి ఓడీఎఫ్‌లో డబుల్ ప్లస్ గాగుర్తింపురావటం అభినందనీయమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.ఈ సందర్భంగ మున్సిలప్ కమీషనర్ నవీన్,ఇంజనీర్ అతహర్,మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలాపాటీ వెంకటేశ్వరరావులకు అభినందనలు తెలపటంతో పాటు వారని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ,ఇల్లందుకు ఇంతటి గుర్తింపు తెచ్చిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.ఈ కార్యమకంలో మేనేజర్ అంకుషావలి,కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇంటింటికి అయోధ్య శ్రీరామ అక్షితలు



**ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రభాతవార్త6:**

అయోధ్య శ్రీరామ పూజిత అక్షింతలను ఇంటింటికి పంపిణి చేసే కార్యక్రమం శనివారం పట్టణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానిన పట్టణంలోని 3వ వార్డులో యువకకులు కమిటగా ఏర్పడి శ్రీ అభయాంజనేయ స్వామి అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్షింతలను ఇంటింటికి పంపిణి చేశారు.ఈ కార్యమ్రంలో కమిటీ సభ్యులు నల్ల సత్యనారయణ,బొల్లి శబరిష్,మహంకాళిసాయి,కృష్ణ,బైరోజు మాధవ్,గంగుల నవతేజా,గంగుల శ్రీహర్ష,నల్ల చిరంజీవి,గౌరిశెట్టి విజ్ఞాన్,మల్లిశెట్టి భాను,మల్లిశెట్టి రఘు,బబ్లు మణికంఠ,రాకేష్,ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తు చేసుకోని వాళ్ళు అధైర్యపడొద్దు - జారే

## - అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు



*అన్నపురెడ్డిపల్లి, జనవరి 06, (ప్రభాతవార్త)*

తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన"లో దరఖాస్తుల స్వీకరణ నేటితో ముగిసిందని,అనివార్యకారణాల వల్ల దరఖాస్తు చేసుకోని వాళ్ళు అధైర్యపడొద్దని స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణఅన్నారు. దరఖాస్తుల చివరిరోజైన శనివారం మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పలువురు లబ్దిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి రశీదులు అందజేశారు. మహిళలు, వృద్దులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ఈ నెల 17 లోపు అన్ని దరఖాస్తులు ఆన్‌లైన్ చేయబడతాయని, ఫిబ్రవరి 1 నుండిఅర్హులైన వారికి పథకాలు అందుతాయన్నారు. దరఖాస్తు చేసుకోని వాళ్ళు మరో నాలుగు నెలల తరువాతదరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎన్నికలలో పార్టీ ఇచ్చిన హామీలలో ఇప్పటికే రెండు హామీలను అమలుచేయటం జరిగిందని గుర్తు చేశారు.

# వార్తల ప్రపంచంలో 'వార్త'కు ప్రత్యేక స్థానం

### - మంచి కథనాలతో అందరి మనస్సులను దోచుకుంటున్న పత్రిక వార్త

### - నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరణ

### - యాజమాన్యానికి, విలేఖరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని



*చుంచుపల్లి, జనవరి 6 - (ప్రభాతవార్త):*

ప్రస్తుత పోటీ ప్రపంచంలో... అదే విధంగా వార్తల ప్రపంచంలో 'వార్త' తెలుగు దినపత్రికకు ఒక ప్రత్యేక స్థానం ఉందని, తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకుందని కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం వార్తా పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. వార్తా పత్రికలో వస్తున్న కథనాలు బాగున్నాయని అన్నారు. ఏ పార్టీకి వత్తాసు పలకకుండా, అన్ని వర్గాల వారిని సమాన దృష్టిలో చూస్తూ అన్ని వర్గాల వారికి న్యాయం చేయాలనే ఆలోచనతో వినూత్నమైన కథనాలు ప్రచురించడం వార్తా పత్రికకే సాధ్యమని అన్నారు. పత్రికా రంగంలో మంచి మంచి శీర్షికలు, కథనాలతో ప్రజల్లోకి మరింత ముందుకు దూసుకెళ్తుందని అన్నారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి, విలేఖరులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, వాసిరెడ్డి మురళి, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, చుంచుపల్లి రిపోర్టర్ డేవిడ్ జాన్సన్, జూలూరుపాడు రిపోర్టర్ పెండ్యాల విజయభాస్కర్, టౌన్ రిపోర్టర్ రాము పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా బద్దం వాసుదేవరెడ్డి

*బీబీనగర్, జనవరి 6 (ప్రభాతవార్త)*

యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షునిగా బద్దం వాసుదేవరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ 2020 లో జరిగిన కమిటీ ఎన్నికల్లో 2050 మొదటి ప్రాధాన్యత ఓట్లతో ప్రధాన కార్యదర్శిగాగా గెలుపొందానన్నారు. అప్పటి యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ పిలుపు ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పార్టీ కోసం అహర్నిశలు కృషి చేయడం జరిగిందన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ గెలుపు కోసం పాటుపడ్డామన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ గెలుపు కోసం పాటుపడతామన్నారు. తన పనితీరును పరిగణలోకి తీసుకుని తనను జిల్లా ఉపాధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నియామకానికి సహకరించిన కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షులు బర్రె



నరేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నింగల ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట గిరీష్‌గౌడ్, ఎలిమినేటి సురేష్, రాష్ట్ర కార్యదర్శి మనోజ్, పోటోళ్ల శ్యామ్‌గౌడ్, గడ్డం బాలకృష్ణ, సుర్కంటి సత్తిరెడ్డి, గోళి నరేందర్‌రెడ్డి, పంజాల వెంకటేశం

# చిట్టిపోలు యాదగిరిని పరామర్శించిన శాసన మండలి చైర్మన్ గుత్తా

*హాలియా, (ప్రభాతవార్త). జనవరి 6:*

నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి తల్లి రాములమ్మ ఇటీవల మృతి చెందడంతో శనివారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి యాదగిరి నివాసంలో ఆయనను పరామర్శించారు. ఈసందర్భంగా రాములమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. అదే విధంగా హాలియాలోని లక్ష్మీనర్సింహ గార్డెన్స్‌లో నిర్వ హించిన మాజీ సింగిల్ విండో చైర్మన్ బెదుదూరి వెంకటిరెడ్డి కుమారుడు భానుచందర్‌రెడ్డి జయదీపికల వివాహానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వ దించారు.




## కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరించిన జారె



*దమ్మపేట, (ప్రభాతవార్త):*

2024 నూతన సంవత్సరానికి గాను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించబడిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆవిష్కరించారు. శనివారం మండలంలోని అంకంపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించి కాంగ్రెస్ శ్రేణులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు రావు గంగాధర్‌రావు, వసంతరావు, మదకం రాజేష్, కాక వెంకటేశ్వరావు, వాడె వెంకట్రావు, రమేష్, సతీష్, నరేష్, వెంకటరావు, దిలీప్, రవి, జారెన్న యువసైన్యం తదితరులు పాల్గొన్నారు.

## మహాసభలను జయప్రదం చేయాలి



*అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త):*

ఖమ్మం కేంద్రంగా మార్చి 3,4,5 తేదీల్లో జరుగు విప్లవ పార్టీల మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు గోకినేపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని కన్నాయిగూడెం గ్రామంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ దాదాపు 50వేల మందితో మూడు రోజుల పాటు జరిగే బహిరంగ సభలకు ఏజెన్సీ నుండి అధిక సంఖ్యలో తరలివెళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంగాల కల్లయ్య, వాసం బుచ్చిరాజు, బాడిస లక్ష్మణరావు, జి లక్ష్మణరావు, భీమరాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటన

*అశ్వారావుపేట అర్బన్, జనవరి 6 (ప్రభాతవార్త):*



నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ నేడు అనగా ఆదివారం మండలంలో పలు గ్రామాల్లో పర్యటించనున్నట్లు క్యాంప్ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. ఉదయం అశ్వారావుపేటలో గృహప్రవేశ వేడుకలో పాల్గొనగా అనంతరం మండలంలోని ఊట్లపల్లి, వినాయకపురం, అనంతారం గ్రామాల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

## జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ

*అన్నపురెడ్డిపల్లి, జనవరి 06, (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని ఎర్రగుంట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి శిరీష శనివారంఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను, రక్తపరీక్షా కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలలో అవగాహన కల్పించి ఆరోగ్య కేంద్రంలో కాన్పుల శాతాన్ని పెంచాలని సూచించారు. అనంతరం ఆరోగ్యకేంద్రం పరిధిలోని సీతాయిగూడెంలో నిర్వహిస్తున్న వ్యాక్సినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఆమె వెంట డిఐఓబాలాజీ, వైద్యాధికారులు ప్రియాంక, తన్మయి ఉన్నారు.

# ముగిసిన ప్రజా పాలన గ్రామ సభలు

**- 90శాతం పైగా గ్యారంటీ స్కీంలకు దరఖాస్తు -ముందస్తు ఏర్పాట్లతో విజయవంతమైన గ్రామ సభలు**

**కారేపలి, జనవరి 6, ప్రభాతవార్త :** సింగరేణి మండల వ్యాప్తంగా నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలు శనివారంతో ముగిశాయి. ఈ గ్రామ సభలలో అధికారులు, సిబ్బంది ఇంటింటికి తిరిగి 6గ్యారంటీ స్కీంల పథకానికి సంబంధించి పంపిణీ చేసిన వాటిలో 90శాతం మందికి పైగా వివిధ పథకాలకు సంబంధించి గ్రామ సభలో దరఖాస్తు చేసుకున్నారు. గ్రామ సభల నిర్వహణ చేపట్టిన మండల అధికారులు ఇతర శాఖల సిబ్బంది పనితీరు పట్ల ప్రజల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానంగా గ్రామ సభల పర్యవేక్షణలో కారేపల్లి రూరల్ సీఐ తిరుపతిరెడ్డి ఎస్ఐ రామారావు, పోలీస్ సిబ్బంది సహకారంతో దరఖాస్తుల కౌంటర్ల వద్ద ఏలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకున్న చర్యలు మంచి ఫలితాలను ఇచ్చాయి. లబ్దిదారుల ఫిర్యాదులకు సంబంధించి అధికారులు ఎంతో ఓర్పు సహనంతో సందేహాలను ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తంలోని 6గ్యారంటీలకు లబ్దిదారుల నుండి దరఖాస్తులను చివరి రోజైన శనివారం ఆయా గ్రామ పంచాయితీలలో దరఖాస్తుదారులు క్యూలైన్‌లో బారులు తీరారు. మండల పరిధిలోని కారేపల్లి, భాగ్యనగరతండా,



రేలకాయలపల్లి, మొట్లగూడెం గ్రామ పంచాయితీలలో దరఖాస్తులకు చివరి రోజు కావడంతో దరఖాస్తుదారులు ఉదయం నుండే దరఖాస్తులను అధికారులకు అందించసాగారు. మండల తహశీల్దార్ వంకాయల సురేష్‌కుమార్, ఎంపీడీవో ఎం చంద్రశేఖర్, డిప్యూటీ తహశీల్దార్ కె లక్ష్మీ, స్పెషల్ ఆఫీసర్ కె అజయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించగా ఏలాంటి అవాంతరాలకు చోటు ఇవ్వకుండా అధికారుల ముందస్తు ఏర్పాట్లతో గ్రామ సభలు విజయవంతంగా ముగిశాయి. మండల పరిధిలో డిసెంబర్ 28వ తేదీన ప్రారంభమైన ప్రజాపాలన గ్రామ సభలు జనవరి 6తో ముగిసాయి. ఈ ప్రజాపాలన గ్రామ



సభలకు జాయింట్ కలెక్టర్ మధుసూదన్, ట్రైనీ కలెక్టర్ మాయాంక్‌సింగ్, డిఆర్డీఏ పీడీ విద్యాచందనలు ఆకస్మిక పర్యటనలు చేసి గ్రామసభల లోటు పాటులపై అధికారులకు పలు సూచనలు సైతం సూచించారు. స్వయంగా వీరు దరఖాస్తుల అభ్యంతరాలను నివృత్తి చేసారు. ఈ గ్రామ సభలకు వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్‌నాయక్ హాజరై ఆయా గ్రామ పంచాయితీలలో కాంగ్రెస్ యొక్క సంక్షేమ ఫలాలు, 6గ్యారంటీలపై ప్రజల సందేహాలను తీరుస్తూ ఇతరత్రా సమస్యలపై ప్రజలతో నేరుగా సమావేశమయ్యారు. మేజర్‌తండా, సింగరేణి, పేరేపల్లి, మాదారంలో జనాభాను దృష్టిలో పెట్టుకుని ఉదయం నుండి సాయంత్రం వరకు గ్రామ సభలు నిర్వహించడంతో ప్రజలు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా దరఖాస్తు చేసుకున్నారు.

# లబ్దిదారుడు దరఖాస్తు రశీదు పొందాలి

**కారేపలి, జనవరి 6, ప్రభాతవార్త :** ప్రజా పాలన గ్రామసభలో అదికారులు అందజేస్తున్న రశీదులను దరఖాస్తుదారులు జాగ్రత్తగా భద్రపరచుకోవాలని సింగరేణి ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ శనివారం పేర్కొన్నారు. ప్రజా పాలన పేరుతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలు మండలంలో కొనసాగుతున్నాయి. మండల పరిధిలోని మట్లగూడెం గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. ఆయా గ్రామ సభలో సింగరేణి ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ.... రైతులకు సంబంధించి పట్టాదార్ పాస్ పుస్తకాలు లేకపోతే భూముల వివరాలను తెలియజేయవచ్చన్నారు. అదే విధంగా ఇతర సమస్యలు ఏమైనా ఉంటే దరఖాస్తు ద్వారా తమ ఫిర్యాదులను అధికారులకు అందజేయవచ్చనన్నారు. 6గ్యారంటీల అమలు కోసం తెలంగాణ రాష్ట్రం



కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన సభల్లో భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చి పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను అందజేస్తున్నారు. గ్రామ సభలలో సహాయక సిబ్బంది ఏర్పాటు చేసిన దరఖాస్తులు నింపడంతో లబ్దిదారులకు సులువుగా తమ దరఖాస్తు అందించే ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. గ్రామ సభకు ముందుగా ఆయా దరఖాస్తులతో పాటు ఏవైనా ఇతర సమస్యలు ఉంటే తెల్ల కాగితం పైన రాసి ఇస్తున్నారని వాటిని స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా మాదారం ఉసిరికాయలపల్లి పంచాయితీలలో ఎక్కువగా దరఖాస్తుదారులు ఉండడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు పూర్తి రోజు గ్రామ సభ నిర్వహించారు. ఇప్పటివరకు గ్రామ సభలో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేసేందుకు ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బందిని అవసరమైన పరికరాలను సిద్ధం చేశామని పేర్కొన్నారు. దాదాపుగా ప్రతి గ్రామ సభ మొదటి 2గంటల్లోనే దరఖాస్తుదారులు అధిక సంఖ్యలో దరఖాస్తులు అందజేస్తున్నారు. కాగా మండల ప్రత్యేక అధికారి కె అజయ్‌కుమార్ గ్రామసభలను సందర్శిస్తూ ఎప్పటికప్పుడు అధికారులకు తగు సూచనలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయితీల సర్పంచులు సాగా బోయిన వెంకటమ్మ, డీ పంచాయితీ కార్యదర్శి కె విజయ్‌కుమార్, డీ ప్రవీణ్, డి గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు దరిచేరాలి

**కారేపల్లి,జనవరి 6, ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికి 6గ్యారంటీ స్కీంలకు సంబంధించి పథకాలకు మంజూరు చేయాలని, ప్రతిపక్షంలో ఉన్న సరే ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్నారని 10వ వార్డు మెంబర్, బీఆర్ఎస్ నాయకులు గౌసుద్దీన్ పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పరిపాలన గ్రామ సభ చివరి రోజైన శనివారం కారేపల్లిలో నిర్వహించారు. ఈ గ్రామ సభలో అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుదారుల ఫారాలను నింపుతూ, తమ అభ్యంతరాలను నివృత్తి చేసే పనిలో వార్డు మెంబర్లు నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా సమగ్ర కుటుంబ సర్వేను పోలి ప్రజా పరిపాలన గ్రామ సభ ఉందని, సమగ్ర కుటుంబ సర్వే ప్రజా పరిపాలన దరఖాస్తులలో ఉన్న



సమాచారంతో లబ్దిదారులందరికీ పథకాల అమలును పారదర్శకంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన విధంగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ నసీన్, ఆరేళ్ళ రోహిత, బొందల నాగమణి, తోగర రమేష్, మండల కో ఆప్షన్ మెంబర్ అనీఫ్, ఆర్ల రామారావు, మున్వార్, ఆదేర్ల రాములు, అబ్దుల్ వహీద్, సోను, ఫిరోజ్, ఖలీల్‌ఖాన్ పాల్గొన్నారు.




## వృద్ధులకు పండ్లు పంపిణీ



**వైరా, జనవరి06,ప్రభాతవార్త:** వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్స్ చేయించుకున్న వృద్దులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు వుంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో క్లబ్ ఉపాధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ పుట్టినరోజు సందర్భంగా లయన్స్ కంటి హాస్పిటల్ వైరా నందు ఆపరేషన్ చేయించుకున్న 10 మంది వృద్దులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, ఆర్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, గంగవరపు కిషన్,యనమద్ది శ్రీను, కె.గోపి, సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతను బాధ్యతగా పాటించాలి



**కొణిజర్ల, జనవరి06,ప్రభాతవార్త:** మండల పరిధిలో మల్లుపల్లి గ్రామంలో స్థానిక కొణిజర్ల ప్రాధమిక ఆరోగ్య కేంద్రం, ఆయుష్ శాఖల సంయుక్తంగా శనివారం వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో సుమారు 50 మంది రోగులను పరీక్షించి చికిత్స అందించడంతో పాటు 15 మందికి రోగులకు రక్త నమూనాలు సేకరించి టి.హబ్ రక్త పరీక్షా కేంద్రానికి పంపారని తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం బాధ్యతగా పాటించాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, వ్యాధులపై కనీస అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కొణిజర్ల ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాధాకృష్ణ, ఆయుష్ వైద్యాధికారిణి సాధియా, సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మల్లుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్, సెక్రటరీ, సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో వార్త కీలక భూమిక



**కొణిజర్ల, జనవరి06,ప్రభాతవార్త:** శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ ప్రముఖ జాతీయ వార్త పత్రికను వైరా కేంద్రంలో శనివారం ఆవిష్కరించారు. మాట్లాడుతూ ప్రజా సమస్యలను వార్త పత్రిక ద్వారా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో కీలక భూమిక పోషిస్తుందని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నూతన జంటను ఆశీర్వదించిన నాయకులు

**కారేపల్లి, జనవరి 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మేకలతండా గ్రామంలో నూతన జంటను బీఆర్ఎస్ నాయకులు ఆశీర్వదించారు. ఆ గ్రామానికి చెందిన గుగులోత్ నాగేశ్వరరావు కుమార్తె గుగులోత్ మంజుల, సురేష్‌ల వివాహ వేడుకకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సురేష్, వెంకటేశ్వర ఆయ చైర్మన్ అడ్డగోడ ఐల్లయ్య, నాయకులు అజ్మీర వీరన్న, సర్పంచ్ నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ మత్రు నాయక్, హనుమ నాయక్, రాందాస్, బాసు, తారచంద్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## గ్రామ సభల్లో ఎమ్మెల్యే డా. రాఘమయి

సత్తుపల్లి, జనవరి 6, ప్రభాతవార్త:

రాష్ట్రంలో బడుగు,బలహీన వర్గాల పేద ప్రజల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని దీనిలో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా అవసరాలైన 6 గ్యారెంటీ పథకాలు అమలు చేయడానికి గ్రామ సభల ద్వారా దరఖాస్తుల స్వీకరణ తొలి విడత 8 రోజుల





పాటు దిగ్విజయంగా జరిగింది. ప్రజా పాలన అభయ హస్తం 6 గ్యారెంటీల ముగింపు రోజు శనివారం పట్టణంలోని 22, 23 వార్డులలో మరియు మండలంలోని నారాయణపురం,కిష్టాపురం, తుమ్మూరు గ్రామాలతో పాటు పెనుబల్లి, వేంసూరు, కల్లూరు, తల్లాడ మండలాల్లోని పలు గ్రామాల్లో చివరి రోజు గ్రామ సభల్లో ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ పాల్గొని కాంగ్రెస్ప్రభుత్వం చేయతలపెట్టిన గ్యారెంటీ పథకాల గురించి ఆమె ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడగానే మ్యానిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాల్లో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తొలి రోజునే రేవంత్ రెడ్డి మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పథకం కింద రూ. 10 లక్షల వైద్య సహాయం తొలి రోజునే సీఎం రేవంత్ సంతకం చేసి అమలు చేశారని, మిగతా 4 పథకాలు గ్రామ సభల ద్వారా

మిగతా గ్యారెంటీ పథకాలు దరఖాస్తులు స్వీకరించి దశలవారిగా ప్రజలకు అమలు చేసి తీరుతామని ఆమె అన్నారు. గ్రామ సభల్లో అధికారులు మండల స్థాయిలో తహసీల్దార్, ఎంపీడివోలు, మున్సిపాలిటీ స్థాయిలో

కమిషనర్, సిబ్బంది ప్రజల నుండి తీసుకున్న దరఖాస్తులను యుద్ధ ప్రాతిపధికన త్వరగా ఆన్లైన్ ద్వారా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఎమ్మెల్యే డా. రాఘమయి సూచించారు. ప్రజా పాలన గ్రామ సభల ద్వాఆ ప్రజల నుండి అధికారులు ఏ విధమైన పక్షపాతం లేకుండా దరఖాస్తులు స్వీకరించారని ఈ ప్రజా పాలన గ్రామ సభ ఇంతటితో పూర్తి కాలేదని, ప్రతి నాలుగు నెలలకు ఒక సారి జరగుతుందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. గ్రామ సభలో ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, కమిషనర్ కోడూరి సుజాత, తహసీల్దార్ యోగీశ్వరావు, ఎంపిడివో జయరామ్, ఎంపివో కృష్ణలు సిఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని గ్రామ సభలలో వివరించారు. గత నెల 28 నుండి 6వ తేదీ వరకు జరిగిన ప్రజా పాలనలో అభయ హస్తం 6 గ్యారెంటీల గ్రామ సభలు మండలంలో 21 గ్రామ పంచాయతీల నుండి 15,867 దరఖాస్తులు రాగా, సత్తుపల్లి మున్సిపాలిటీలో ప్రజల నుండి 10,000 కాగా మొత్తం మండల వ్యాప్తంగా 25867 దరఖాసులు వచ్చాయి. వీటన్నింటిని ఆన్లైన్ చేసే పనిలో అధికారులు నిమఘ్నమయ్యారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏసిపి బొజ్జా రామానుజం, సత్తుపల్లి పట్టణ , రూరల్ సిఐలు జె. మోహన్‌బాబు, సిహెచ్ .హనోక్, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్‌చైర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, పర్సన్ తోట సుజలారాణి గణేష్, స్పెషల్ ఆఫీసర్ సునీల్ రెడ్డి, ఏపిఎం సుబ్బారావు, ఏపివో బాబురావు, సిసిడిఎస్ పివో కొండమ్మ, కొత్తగూడెం సింగరేని ఏరియా ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, గ్రాండ్ మౌలాలి, మందపాటి పద్మవతి జ్యోతి, మట్టా ప్రసాద్, వీరపేని రాధిక తదితర కౌన్సిలర్‌లతో పాటు కాంగ్రెస్ నాయకులు కొత్తూరు ప్రభాకర్‌రావు, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, చల్లగుల్ల నర్సింహారావు, మాజి ఆత్మ చైర్మన్ నున్నా రామకృష్ణ, గోలి ఉషారాణి శ్రీనివాసరెడ్డి, కమల్ రాజు, దొడ్డా శ్రీను, మొరిశెట్టి సాంబశివరావు, బత్తుల భరత్, పలు మండలాల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామ సభల్లో పాల్గొన్నారు.

# అర్హులైన లబ్దిదారులందరు గ్రామసభల్లో దరఖాస్తులు చేసుకోవాలి

తల్లాడ, జనవరి 6, ప్రభాతవార్త

అర్హులైన లబ్దిదారులందరు గ్రామసభల్లో దరఖాస్తులు చేసుకోవాలని తహశీల్దార్ వి. రవికుమార్, ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి విజ్ఞప్తి చేశారు. శనివారం మండల పరిధిలోని నూతనకల్, గొల్లగూడెం, తెలగవరం,



గోపాలపేట గ్రామాల్లో సర్పంచ్‌లు నల్లమోతు మోహన్‌రావు, నారపోగు వెంకట్, తేళ్ళూరి కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన గ్రామ సభల్లో లబ్దిదారులనుద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా దరఖాస్తులను పంపిణీ చేసిందని, వాటిలో తప్పులు లేకుండా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని ఎఎస్ఓ తిరుపతిరావు చదివి సభకు వినిపించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి



వచ్చిన ఆర్జీలను వారు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, గిర్దావర్లు ఎం. భాస్కర్, శ్రీనివాసాచారి, కార్యదర్శులు యాకయ్య, తమ్మినేని పవన్, షేక్ ఎజాజ్, పగడాల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ పంచాయతీ ప్రజా పరిపాలన దరఖాస్తులను అధికారులు శనివారం అధికారులు స్వీకరించారు. ప్రజా పరిపాలన కార్యక్రమాన్ని తహశీల్దార్ ..... దరఖాస్తులు స్వీకరించారు. శనివారం దరఖాస్తుల స్వీకరణ ఈ ప్రక్రియ పూర్తవుతుందని, ఎవరైనా దరఖాస్తులు చేసుకోని వారు ఉంటే పంచాయతీ కార్యాలయంలో అందచేయాలన్నారు. దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ కూడా ప్రారంభమైందని చెప్పారు.



మండల అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు , పంచాయతీ కార్యదర్శి ఇజాజ్ ,గ్రామస్తులు గణేషుల రవి, చెరుకూరి వెంకటేశ్వరరావు, కళ్యాణపు సత్యనారాయణ, నాయుడు అప్పారావు, కళ్యాణపు శ్రీనివాసరావు, పాల్గొన్నారు.






## ముగిసిన ప్రజాపాలన గ్రామ సభలు



కల్లూరు, జనవరి 6, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామ సభలు శనివారంతో కల్లూరు మండలంలో ముగిశాయి. ఈ సభలలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని తమ దరఖాస్తులను సమర్పించుకున్నారు. దరఖాస్తులు సమర్పించడానికి వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్థానిక ఉద్యోగులు, పలు శాఖల అధికారుల సహకారంతో దరఖాస్తులను ఇంటింటికి రెండు రోజులు ముందుగానే అందించడం జరిగిందని, గ్రామ సభలలో కూడా ప్రజలు ఇబ్బంది పడకుండా దరఖాస్తులు తీసుకుని వెంటనే రశీదులు ఇవ్వడం జరిగిందని ప్రజాపాలన అధికారులు, తహశీల్దార్ సాంబశివుడు, ఎంపిడిఓ రవికుమార్, డిప్యూటి తహశీల్దార్ బాబ్జి ప్రసాద్ తెలిపారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పెంపు

కల్లూరు, జనవరి 6, ప్రభాతవార్త




ఐదో తరగతిలో ప్రవేశానికి గాను 2024-2025వ సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో దరఖాస్తులకు గడువు తేదీను ఈ నెల 20వ తేదీ వరకు పొడిగించినట్లు కల్లూరు గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత తెలిపారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఈ ప్రవేశాలకు అర్హులని వివరించారు. ఫిబ్రవరి 11వ తేదీన రాత పరీక్ష ఉంటుందని మెరిట్ రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు కళాశాలలో సంప్రదించాలని తెలిపారు. అర్హత కలిగిన వారు దరఖాస్తులను చేసుకుని అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కల్లూరు, జనవరి 6, ప్రభాతవార్త

కల్లూరు టౌన్ 1 పరిధిలో (సత్తుపల్లి నుండి ఖమ్మం వెళ్ళేటప్పుడు కుడి చేతి వైపు) విద్యుత్ మరమ్మత్తుల కారణంగా ఆదివారం ఉదయం గం. 8.30 నుంచి మధ్యాహ్నం గం. 2.30 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందిన కావున వినియోగదారులు సహకరించాలని కల్లూరు విద్యుత్ ఎఈ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## చిన్నారిని దీవించిన ఎమ్మెల్యే దంపతులు



సత్తుపల్లి, జనవరి 6, ప్రభాతవార్త:

సత్తుపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు గండికోట డా. రమాకాంత్, డా. వసుమతి దేవి కుమార్తె లక్ష్మీ రస్మిత జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌లు శనివారం వారి స్వగృహానికి వెళ్లి చిరంజీవిని ఆశీర్వదించారు. ఇలాంటి పుట్టిన రోజులు మరిన్ని భవిష్యత్‌లో జరుకోవాలని ఆశీర్వదించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.

# ఇంటింటికి అయోధ్య శ్రీరామ అక్షితలు







***ఖమ్మంరూరల్ జనవరి06,ప్రభాతవార్త:***

అయోధ్య రామాలయం నుంచి వచ్చిన అక్షితలు పంచే ప్రక్రియలో భాగంగా శనివారం నాయుడుపేటలోని శ్రీ భక్తాఆంజనేయస్వామి వారి ఆలయం నుంచి మెయిన్ రోడ్డులో ఇంటింటికి వెళ్లి దేవాలయ ఫొటోను అక్షితలను అందించారు. అయోధ్య అక్షితలను ఇంటింటికి వచ్చి ఇచ్చిన భక్తులకు సాంప్రదాయ పద్ధతి వస్త్రధారణతో వచ్చిన భక్తులకు సాదర స్వాగతం పలుకుతూ పవిత్ర అయోధ్య అక్షితలను ముందుగా సిద్ధం చేసుకున్న అక్షితలు హారతి పళ్లెంలో శ్రీరామ భక్తులు అందించిన అక్షితలను స్వీకరించారు. హనుమాన్ శ్రీరామ భక్త బృందం సభ్యులు మాట్లాడుతూ అక్షితలను జనవరి22వ వరకు ప్రతిరోజు శ్రీరామ జయరామ జయ రామ తారక మంత్రాన్ని ప్రతిరోజు 108 సార్లు పఠిస్తూ పూజించాలని తెలిపారు. 22వ తారీఖున హిందువు తమ తమ ఇంటిని అందంగా అలంకరించి ఇంటి ముందు పెద్ద పెద్ద ముగ్గులు వేసి రాత్రి కాగానే ఐదు దీపాలు వెలిగించి శ్రీరాముని పట్ల హిందూ ధర్మం పట్ల మనకున్న భక్తి ప్రవర్తన చాటాలని కోరారు.. 22వ తారీఖు ఉదయం 10గంటల నుండి సామూహిక శ్రీరామ తారక మంత్రం హనుమాన్ చాలీసా భజనలు చేస్తూ మధ్యాహ్నం 12గం టలకు అయోధ్యలో జరిగే ప్రాణ ప్రతిష్ట ప్రత్యక్ష కార్యక్రమాన్ని టివిల్లో తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించి గృహ ములకు చేరుకొని పూజా మంది రంలో ఉంచిన అక్షితలను కు టుంబ సభ్యులంతా శిరస్సుపై చల్లుకొని కొన్ని అక్షి తలను భద్ర పరిచి పుట్టినరోజు పెళ్లిరోజున ఉపయోగించుకోవాలని తెలిపారు. ఇంటింటికి శ్రీరామ హనుమాన్ భక్త బృందం వెళ్లి స్వామి వారి అక్షింతలను. దేవాలయం స్వామివారి చిత్రం, రామ మందిర నిర్మాణానికి సంబంధించి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్ర మంలో భక్త బృందంతో పాటు కాకి శ్రీను, కడవ సూరయ్య, కనకయ్య, వెంకన్న, పోతుల, పసుపులేటి తదితర కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంఇవో



***నేలకొండపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:***

టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన 2024 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శనివారం నేలకొండపల్లి లోని ఉన్నత పాఠశాల నందు నేలకొండపల్లి ఎంఇవో బి.శ్రీరాములు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల టిస్ యుటిఎఫ్ అధ్యక్షుడు ఎస్‌కే. నావాబ్‌సాహెబ్, ప్రధాన కార్యదర్శి ఏ.గోవిందరావు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, అజయ్, కోటేశ్వరరావు, సత్యనారాయణ, కవిత, రాజ్యలక్ష్మి, మంగమ్మ, పార్వతి, శ్రీదేవి, ఫణి, రాజకుమారి పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను ప్రతి ఒక్కరు గౌరవించాలి...



***కామేపల్లి, జనవరి 6 ప్రభాతవార్త :***

ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులను గౌరవించాలని సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని డాక్టర్ నెల్లూరి చందన, సీహెచ్‌వో సుధారాణి, గ్రామ పెద్దలు పోలూరి రామచంద్రయ్య, దుగ్గి కృష్ణ పిలుపునిచ్చారు.కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ జర్నలిస్ట్ చినుముల శ్రీనివాసరావు, చిలుముల సర్వయ్య, ప్రముఖ సామాజికవేత్త, జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత చిలుముల రమేష్‌లు వారి మాతృమూర్తి చిలుముల మంగమ్మ ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని రోగులకు, పేదలకు పండ్లు, బ్రెడ్‌లను శనివారం పంపిణీ చేశారు.డాక్టర్ చందన, వైద్య సిబ్బంది, గ్రామ పెద్దల చేతుల మీదుగా వాటిని పంపిణీ చేశారు.అనంతరం మాట్లాడుతూ... తల్లిదండ్రులు కనిపించే ప్రత్యక్ష దైవాలు అన్నారు. సేవా కార్యక్రమా లతోనే సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. తల్లిదండ్రులు చిలుముల బిక్షం, మంగమ్మ జ్ఞాపకార్థం కుమారులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు.వారిని ఇతరులు ఆదర్శంగా తీసుకొని మరికొన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.గత ఏడాది కూడా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం దివ్యాంగునికి ట్రై సైకిల్‌ను వారు వితరణగా అందించడం జరిగిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ పుష్పలత, ఫార్మసిస్ట్ సిరాజ్ ఉనిషాబేగం, ల్యాబ్ టెక్నీషియన్ కల్లూరి ఉమామహేశ్వరరావు,ఏఎన్ఎంలు నాగమణి, వరమ్మ, గ్రంథపాలకురాలు ఎస్.లలిత కుమారి,తులసి, పోతనబోయిన సుధాకర్‌రావు, గుండ్ల రమేష్, సరిత, కందిబండ్ల నర్సింహారావు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## విత్తనాల రకం ఎంపికలో అప్రమత్తంగా ఉండాలి

## పండితాపురంలో రైతు క్షేత్ర ప్రదర్శన



***కామేపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:***

మిరప సాగులో అధిక దిగుబడులకు రారాజు సుమంత్ సీడ్స్ అని ఏరియా మేనేజర్ గంట కృష్ణ, ఖమ్మం డిస్ట్రిబ్యూటర్ వంకాయలపాటి సాయికృష్ణ అన్నారు.కామేపల్లి మండలం పండితాపురంలో రైతు కొమ్మినేని వెంకటేశ్వర్లు చేనులో సాగు చేస్తున్న 4 ఎకరాల సుమంత్ 82 ప్రభాకర్ హైబ్రిడ్ సీడ్స్ మిరప తోటలో మహా రైతు క్షేత్ర ప్రదర్శన శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏరియా మేనేజర్ మాట్లాడుతూ... నాణ్యతతో పాటు చీడపీడలను తట్టుకోవడంలో తమ విత్తనానికి తిరుగు లేదన్నారు.పరిస్థితులు అనుకూలంగా లేకపోయినప్పటికి అధిక దిగుబడులను సాధిస్తుందని తెలిపారు.ఎకరానికి కనీసం 35క్వింటాలు తక్కువ కాకుండా దిగుబడి వస్తుందన్నారు. రైతుల ఆర్థిక అభివృద్ధి తమ సంస్థ లక్ష్యమన్నారు.కామేపల్లి, రఘునాథపాలెం, ఏన్కూరు మండలాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో హాజరై క్షేత్ర ప్రదర్శనలో మిరపతోటను సందర్శించి రైతు అనుభవాలను తెలుసుకున్నారు.ప్రతినిధులు రాంప్రసాద్, విజయ్, సంజీవ్, సాయిరాం, మురళీకృష్ణ, కొండాయిగూడెం సొసైటీ డైరెక్టర్ అంబడిపూడి వెంకటేశ్వర్లు,కొమ్మినేనిసరిత పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో పీఆర్టీయు ముందంజ



***కామేపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:***

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పీఆర్టీయు ఎల్లప్పుడూ ముందు ఉంటుందని శాసన సభ్యులు కోరం కనకయ్య అన్నారు.కామేపల్లి లో పీఆర్టీయు వాల్ క్యాలెండర్లు, టేబుల్ క్యాలెండర్‌లు, డైరీలను శనివారం ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద సంఘంగా ఉంటూ ఉద్యోగుల, ఉపాధ్యాయుల, విశ్రాంత ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని పరిష్కరిస్తుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుటలో తన వంతు సహకారాన్ని అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, పీఆర్టీయు మండల అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, పి.రాములు, నాయకులు ఎస్.నాగిరెడ్డి, టి.వెంకన్న, ఎం.రాములు, డి.శశికళాధర్ పాల్గొన్నారు.





## గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోండి



***నేలకొండపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:***

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి వెల్లడించారు. రాజారామ్‌పేట, బైరవునిపల్లి, అజయ్‌తండా గ్రామాలలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామసభలు విజయవంతమైనాయి. ఈ గ్రామసభలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం లబ్దిదారులు నుంచి ధరఖాస్తులను తీసుకునేందుకు అధికారులు ప్రత్యేక కౌంటర్‌లను ఏర్పాటు చేసారు. ఈ గ్రామసభలలో ప్రజలకు ఎటువంటి అసౌకరా ్యలు కలగకుండా తగిన జాగ్రత్తలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల స్పెషలాఫీసర్ బివి రమణ, మండల తహసీల్దార్ జి.అనురాధబాయి, ఆర్‌ఐలు మాధవి, ఆలస్యం మధుసూదనరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు కుండా ధనలక్ష్మీ, పెద్దపాక గురవమ్మ, బాణోత్ పార్వతి, ఎంపిటిసి మెంబర్‌లు కనమర్లపూడి పుష్పలత, మరికంటి ధనలక్ష్మి, గ్రామ పంచాయతీ కార్యదర్శి హరి, గ్రామ పెద్దలు కుండా శ్రీనివాసరావు, మరికంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముటాపురంలో అయోధ్య అక్షితలకు ప్రత్యేక పూజలు



***నేలకొండపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:***

అయోధ్యలోని శ్రీరామ మందిరం ప్రారంభోత్సవంను పురస్కరించుకుని అయోధ్య నుంచి వచ్చిన తలంబ్రాలకు శనివారం ముటాపురం గ్రామం లోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నందు శనివారం అర్చకులు ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం తలంబ్రాలను బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ ఆధ్వర్యంలో భక్తులు గ్రామాలలో పంపిణీ చేసేందుకు తరలించారు. ఈ సందర్బంగా భక్తులు జైశ్రీరామ్, జైశ్రీరామ్, జై భలో సీతా రామ,లక్ష్మణ,హనుమాన్‌కు జై అంటూ భక్తులు నినాధాలు చేసారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులను అరికట్టాలి

***నేలకొండపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:***



సీజన్‌ల్ వ్యాధులను అరికట్టాలని వ్యాధి నిరోధక టీకాల జిల్లా అధికారిణి డాక్టర్ ప్రమీల వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆమె ఆకస్మికంగా స ందర్శించి తనిఖీ చేసారు. ఎస్‌సి,బిసి కాలనీ నందు జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. వైద్య సిబ్బంది పని తీరును ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ నాగమణి, సిహెచ్‌వో చావ దుర్గ, ఏఎన్ఎం నాగమణి, పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉన్నం

నేలకొండపల్లిలో శనివారం జరిగిన పలు వివాహ కార్యక్రమాలకు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీగా బిరుదురాజు రోహిత్‌రాజు





## బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ

**కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన ఎస్పీగా బిరుదురాజు రోహిత్‌రాజు బాధ్యతలు స్వీకరించారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న ఆయన బదిలీపై వెళ్తున్న ఎస్పీ వినీత్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు పోలీస్ అధికారులు నూతన ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. 2018 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి రోహిత్‌రాజు ప్రస్తుతం హైదరాబాద్‌సిటీ సౌత్ ఈస్ట్ జోన్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ)గా విధులు నిర్వర్తిస్తూ జిల్లా ఎస్పీగా బదిలీ అయ్యారు. గతంలో భద్రాచలం ఎస్పీగా పనిచేస్తూ పదోన్నతిపై గ్రేహౌండ్స్ ఎసీనవగా బదిలీ అయ్యారు. 2023 నవంబర్ నెలలో సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీగా బదిలీ అయ్యారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శనివారం ఆయన భద్రాద్రి జిల్లా ఎస్పీగా తన పదవీ బాధ్యతలు స్వీకరించారు.

# నేడే నెహ్రూ కప్ ఫైనల్

## ఫైనల్‌లో తలపడనున్న ఖమ్మం, భద్రాచలం జట్లు

## నెహ్రూ కప్ ముగింపు వేడుకకు సర్వం సిద్ధం

**భద్రాచలం, ప్రభాతవార్త:**

నెహ్రూ కప్ ముగింపు వేడకకు సర్వం సిద్ధమైంది. ఆదివారం ఖమ్మం, భద్రాచలం జట్లు ఫైనల్ పోరులో తలపడనున్నాయి. భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో జరుగుతున్న 28వ నెహ్రూ కప్ తాళ్లూరి భారతీదేవి స్మారక అంతర్‌రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్‌లో శనివారం జరిగిన సెమిఫైనల్ పోటీల్లో ఖమ్మం జట్టు, భద్రాచలం జట్టు గెలుపొంది ఫైనల్‌లో ప్రవేశించాయి. ఉదయం జరిగిన మ్యాచ్‌లో చందు లెవెన్ జట్టుపై మాస్టర్స్ లెవెన్(ఖమ్మం) జట్టు ముందుగా బ్యాటింగ్ చేసి నిర్ణీత 20 ఓవర్లలో 157 పరుగులు చేసారు. 158 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన చందు లెవెన్ భద్రాచలం 18.3 ఓవర్లలో 130 పరుగులు చేసి ఓటమి పాలయ్యారు. ఈ మ్యాచ్‌లో మంచి ప్రతిభ కనబరిచిన సిద్దు నాయక్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ వి.వరలక్ష్మి సాయిరాం అందజేశారు. మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌లో బెస్ట్ క్రికెట్ అకాడమీ భద్రాచలం, వైఎంసీసీ ఇల్లెందు జట్ల మధ్య హోరా హోరీ పోరు జరిగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన వైఎంసిసి ఇల్లందు జట్టు నిర్ణీత 19.5 ఓవర్లలో 108 పరుగులు సాధించారు. ఈ జట్టులోని ప్రధ్యుమ్న 43 బంతుల్లో 32 పరుగులు చేశారు. 109 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన బెస్ట్ క్రికెట్ అకాడమీ భద్రాచలం జట్టు 13 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 112 పరుగులు సాధించి ఫైనల్‌లో ప్రవేశించారు. ఈ జట్టులోని సందీప్ గౌడ్ 20 బంతుల్లో 33, తేజ 36 బంతుల్లో 32 పరుగులు సాధించారు. తేజ బౌలింగ్‌లో కూడా మంచి ప్రతిభ కనబరిచి రెండు వికెట్లు తీయడంతో



అతనిని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించింది. ఈ అవార్డును భద్రాచలంలోని ఐటీసీ బిపిఎల్ ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, ప్రధాన కార్యదర్శి ఎం.నాగార్జున, కన్వీనర్ ఎస్‌కే.సలీమ్, కోశాధికారి కుంచాల సదానందం, గౌరవ సలహాదారులు ఎస్‌కే.అజీమ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు గుమ్మలూరు శ్రీనివాసరావు, బాలమురళీకృష్ణ, పి.తిరుమల రావు, చందు, రామకృష్ణ, పాషా, లల్లూ, శేషు బాబు, శ్రీను, ఏ.బిక్షం రావు, వర్మ తదితరులు పాల్గొన్నారు. ఆదివారం ఉదయం ఫ్రెండ్లీ మ్యాచెస్‌లో భాగంగా దేవస్థానం జట్టు, పోలీస్ లెవెన్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరగనుంది. అనంతరం ఖమ్మం, భద్రాచలం జట్ల మధ్య నెహ్రూ కప్ ఫైనల్ మ్యాచ్ ప్రారంభమవుతుందని నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి తెలిపారు.

# ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ

## జిల్లాలో మొత్తం ఓటర్లు 12,16,832

**ఖమ్మం,జనవరి 6, ప్రభాతవార్త:**

భారత ఎన్నికల సంఘం వారి ఆదేశములను అనుసరించి ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం 2024లో భాగంగా శనివారం ఖమ్మం జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించడం జరిగినది. ఇట్టి ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం నియోజకవర్గం వారీగా ఓటర్ల వివరములు పొందుపరిచారు. ఖమ్మం నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 3లక్షల 23వేల 1.28ఓటర్లు నమోదు అయి ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 1లక్ష 55వేల 15మంది ఓటర్లు ఉండగా, మహిళా ఓటర్లు 1లక్ష 68వేల 64మంది, థర్డ్ జెండర్ 49మంది, ఎన్‌ఆర్‌ఐలు 81మంది ఉన్నారు. పాలేరు నియోజకవర్గంలో 2లక్షల 36వేల 436మంది ఓటర్లు నమోదై ఉన్నారు. వీరిలో పురుషులు 1 లక్ష 14వేల 25మంది ఉండగా స్త్రీ ఓటర్లు 1 లక్ష 22వేల 405 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్‌ఆర్‌ఐలు 6, థర్డ్ జండర్ 6మంది ఉన్నారు. మధ్యలో నియోజకవర్గంలో 2లక్షల 2లక్షల 21వేల 717మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 1 లక్ష 7వేల 264మంది కాగా, మహిళా ఓటర్లు 1 లక్ష 14వేల 444ఓటర్లు ఉన్నారు. ఎన్‌ఆర్‌ఐలు 36మంది, థర్డ్ జెండర్స్ 9మంది ఉన్నారు. ఇక వైరా నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు ఒక లక్ష 92వేల 421మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 1 లక్ష 18వేల 130మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 1 లక్ష 18వేల 807మంది ఓటర్లు ఉండగా వీరిలో ఎన్‌ఆర్‌ఐలు 30మంది థర్డ్ జెండర్స్ 12మంది ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 12లక్షల 16వేల 832మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు మొత్తం 5లక్షల 88,739మంది ఉన్నారు. మహిళా ఓటర్లు 6లక్షల 28వేల 10మంది ఓటర్లు ఉండగా, థర్డ్ జెండర్స్ 83మంది ఎన్‌ఆర్‌ఐలు 681మంది ఉన్నారు. భారత ఎన్నికల సంఘం వారు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ప్రచురించబడిన ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరములు, క్లైములను శనివారం నుండి ఈ నెల 22 వరకు స్వీకరించబడతాయని జిల్లా ఎన్నికల అధికారులు వెల్లడించారు.

# శెట్టి కుటుంబాన్ని పరామర్శించిన వద్దిరాజు

**ప్రభాతవార్త ఖమ్మం, జనవరి 06:**

మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి శెట్టి రంగారావు సోదరుడు శెట్టి సుధాకర్ అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాన్ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పరామర్శించారు. ఖమ్మం నగరంలోని రాపర్తి నగర్ సమీపంలో నివసిస్తున్న రంగారావు ఇంటికి వెళ్లిన రవిచంద్ర వారి కుటుంబ సభ్యులను ఓదర్చారు శోకసముద్రంలో వున్న వారిని పరామర్శించి ధైర్యంగా వుండాలని అండగా వుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, ఖమ్మం జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు, టియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పాల్గొన్నారు.



# మరమ్మత్తులకు నోచుకోని మంచినీటి బోరు

**కల్లూరు, జనవరి 6, ప్రభాతవార్త**



కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల రహదారిలో ఉన్న మంచినీటి బోరు గత కొద్ది రోజులుగా మరమ్మత్తులకు నోచుకోకపోవడం వలన మంచినీటికి ఐదు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చంద్రుపట్ల పంచాయితీ పరిధిలో గల ఈ బోరు గత కొద్ది రోజులుగా పనిచేయకపోవడం వలన మండల పరిధిలోని రఘునాథ బంజర, వాచ్యానాయక్ తండా, చంద్రుపట్ల, ఖాన్‌ఖాన్‌పేట, కల్లూరు తదితర గ్రామాల ప్రజలు ప్రతి రోజు వాటర్‌క్యాన్ల ద్వారా ద్విచక్రవాహనాలపై తీసుకుని వెళ్తుంటారు. మంచినీటి బోరు కొద్ది రోజులుగా పనిచేయనందున సుమారుగా 5 వేల మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. త్వరగా మంచినీటి బోరుకు మరమ్మత్తులు చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు, ఎంపిడిఓ, గ్రామ సర్పంచ్, కార్యదర్శిలను ప్రజలు కోరుతున్నారు.

# జిల్లా ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన జైలు సూపర్డెంట్



**భద్రాచలం, ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నూతనంగా భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన బిరుదురాజు రోహిత్ రాజును భద్రాచలం స్పెషల్ జైల్ సూపరిండెంట్ జిడుగు ఉపేందర్ మార్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. 2018వ బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి రోహిత్ రాజ్ 2020లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే శిక్షణ పూర్తి చేసుకున్నారు. అనంతరం కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం ఏఎస్పీగాను పనిచేశారు. భద్రాచలం నుండి బదిలీ అయిన తరువాత గ్రేహౌండ్స్ శిక్షణకు వెళ్లారు. అక్కడి నుంచి హైదరాబాద్ సిటీ సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీగా విధులను నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన పోలీస్ అధికారుల బదిలీలలో భాగంగా రోహిత్ రాజ్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీగా నియమితులైన విషయం విధితమే. ఈ నేపథ్యంలో శనివారం ఆయన జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పలువురు సీనియర్ అధికారులు శుభాకాంక్షలు తెలపగా, భద్రాచలం సబ్ జైల్ సూపర్డెంట్ సైతం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# 'సార్' రథాన్ని లాగి వీడ్కోలు పలికిన పోలీసు అధికారులు



**కొత్తగూడెం క్రైం, జనవరి 6 – ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీగా బాధ్యతలు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఎస్పీ డాక్టర్ వినీత్‌కు జిల్లా పోలీస్ అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. వినూత్న రీతిలో ఎస్పీ వాహనానికి తాడు కట్టి రథాన్ని లాగినట్లు ఎస్పీ కార్యాలయం నుంచి సర్కిల్ వరకు లాక్కుంటూ తమ అభిమానాన్ని చాటారు. ఆయన ఎస్పీగా పనిచేసిన సమయంలో తమతో ఉన్న అనుబందాన్ని నెమరువేరుసుకుంటూ సాదరంగా వీడ్కోలు పలికారు. నూతన ఎస్పీ రోహిత్‌రాజుతో పాటు డీఎస్పీలు, ఏఎస్పీలు, సీఐలు, ఎస్సైలు అందరూ కలిసి రథాన్ని లాగారు.